ఒక గుడి కడితే
వెయ్యి మంది బిక్షగాళ్ళు
తయారవుతారు అదే.. ఒక బడి కడితే
వెయ్యి మంది మేధావులు
తయారవుతారు
- డా. బాబాసాహెబ్ అంబేద్కర్

Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

అన్నమయ్య జిల్లా | సంపుటి: 01 | సంచిక : 308 | మంగళవారం 26 మే 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## ఘనంగా 'పద్మ' అవార్డుల ప్రదానోత్సవం

న్యూఢిల్లీ- సూర్య వాస్తవం



ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో 'పద్మ' అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సోమవారం సాయంత్రం ఈ అవార్డులను ప్రదానం చేశారు. దేశంలోని పలు రంగాల్లో విశేష సేవలందించిన వారికి భారత గణతంత్ర దినోత్సవం వేళ కేంద్రం మొత్తం 131 మందికి పద్మ పురస్కారాలకు ఎంపిక చేసిన విషయం తెలిసిందే. తొలి విడతలో నేడు 66మందికి అందజేయగా.. మిగతా వారికి రెండో విడతలో నిర్వహించే - మిగతా 2లో..

## వచ్చే దశాబ్దం కఠిన కాలమే

- ఆర్థిక శాఖ మంత్రి సీతారామన్
- పెరుగుతోన్న అనిశ్చితి
- పరిశ్రమలు, వాణిజ్యానికి సవాళ్లు
- ఆర్థిక శాఖ మంత్రి సీతారామన్ హెచ్చరిక
- ఎరువుల ధరలు అమాంతం పెరుగుదల

2లో





## ద్రవ్యోల్బణపు సూత్రధారి మోడీ మళ్లీ విజృంభించారు

- రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

కేవలం పది రోజుల్లోనే నాలుగుసార్లు పెట్రోల్, డీజిల్ ధరలు రూ.8 మేర పెరిగాయి. ఈ ధరల పెంపుపై కాంగ్రెస్ ఎంపి, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ సోమవారం మోడీ ప్రభుత్వంపై - మిగతా 2లో..

# అవకాశాలను వినియోగించుకోండి

- కొత్త ఆలోచనలతో రండి
- ఎంఎస్ఎంఇ గ్రోత్ సమ్మిట్‌లో యువతకు చంద్రబాబు పిలుపు
- మరో కోటి యూనిట్లు ఏర్పాటు కావాలని ఆకాంక్ష



అమరావతి - సూర్య వాస్తవం

రాష్ట్రంలో విస్తృతంగా ఉన్న అవకాశాలను, ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సహకాలను వినియోగించుకుని విస్తృతంగా ఎంఎస్ఎంఇలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువతకు పిలుపునిచ్చారు. విజయవాడలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కళావేదికలో నిర్వహించిన ఎంఎస్ఎంఇ గ్రోత్ సమ్మిట్ 2026కు ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఓ చిన్న ఆలోచనను పెద్ద పరిశ్రమగా మార్చే అవకాశం ఎంఎస్ఎంఈలకు మాత్రమే ఉందని, యువత కలలకు, మహిళల ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా ఉన్న ఈ రంగం వ్యవసాయం తర్వాత ఎక్కువ ఉద్యోగాలు కల్పిస్తోందని చెప్పారు. దీనికి తగ్గట్టుగా కొత్త ఆలోచనలతో రావాలని అన్నారు. రాష్ట్రంలో మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. త్వరలో 5 లక్షల మంది డ్వాక్రా మహిళల్ని ఎంట్రపెన్యూర్‌లుగా తీర్చిదిద్దుతామన్నారు. మహిళా సంఘాల వద్ద ప్రస్తుతం 28 వేల కోట్ల రూపాయల కార్పస్ ఫండ్ ఉందని, ఆ సంఘాలద్వారా 100 యూనికార్న్ కంపెనీలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జెన్ జీ యువత కలల్ని సాకారం చేస్తాం మెటా, అమెజాన్ లాంటి సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాలు యువత భవిష్యత్తు, ఉపాధికి, నైపుణ్యాలకు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. జెన్- జి , జెన్- ఆల్ఫా, టీనేజర్లకు మేలు కలిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. సైనింగ్, గ్రౌండింగ్, ఓపెనింగ్ అన్నది ప్రభుత్వ విధానమన్నారు. ఇంటికో ఔత్సాహిక పారిశ్రామికవేత్త రావాలంటే ఇకపై మరో కోటి ఎంఎస్ఎంఇలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. ఇందుకోసం అన్ని చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో గ్రామీణ - మిగతా 2లో..



## 'ఇంకా పాఠాలు నేర్చుకోలేదు'..

- నీట్ పేపర్ లీక్‌లపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం!
- ఎన్‌టీఏ తీరుపై సుప్రీంకోర్టు అసంతృప్తి
- కేంద్రం, సీబీఐ, ఎన్‌టీఏలకు నోటీసులు
- ఎన్‌టీఏ ప్రక్షాళన కోరుతూ పిటిషన్ల దాఖలు
- పర్యవేక్షణ కమిటీ సిఫార్సులపై కోర్టు ఆరా
- మూడు రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని ఆదేశం

న్యూఢిల్లీ- సూర్య వాస్తవం

దేశవ్యాప్తంగా కలకలం రేపుతున్న నీట్ పేపర్ లీక్ ఘటనలపై సుప్రీంకోర్టు సోమవారం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. గతంలో కోర్టు ఎన్ని ఆదేశాలు ఇచ్చినా, ఎన్ని వివాదాలు తలెత్తినా 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' (ఎన్‌టీఏ) ఇప్పటికీ ఎలాంటి పాఠాలు నేర్చుకోలేదని అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. పరీక్షల నిర్వహణలో సంస్కరణలు కోరుతూ దాఖలైన పిటిషన్లను విచారించిన కోర్టు.. కేంద్ర ప్రభుత్వం, ఎన్‌టీఏ, సీబీఐలకు నోటీసులు జారీ చేసింది.

**ఎన్‌టీఏను మార్చాలని డిమాండ్**

పరీక్షల నిర్వహణలో పారదర్శకత లోపించిందని ఫైమా, యూడీఎఫ్ సంస్థలు సుప్రీం కోర్టును ఆశ్రయించాయి.




## సిద్ధరామయ్యకు ఢిల్లీ నుంచి పిలుపు..

- కర్ణాటక రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ
- మే 26న ఢిల్లీకి రావాలని కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశం
- రాజ్యసభ ఎన్నికలపై చర్చల కోసమేనని అధికారిక సమాచారం
- కేబినెట్ విస్తరణ, నాయకత్వ మార్పుపై ఊహాగానాలు
- సీఎం ఢిల్లీ పర్యటనపై సమాచారం లేదన్న డీకే శివకుమార్

2లో

# పంటల కొనుగోళ్లపై కేంద్రాన్ని నిలదీయండి

- 30 శాతం పంటల్ని కూడా కేంద్రం కొనట్లేదు
- ఆరుట్ల పాఠశాలను ఒకసారి సందర్శించండి
- సీపీఐ(ఎం) నేతలతో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ - సూర్య వాస్తవం

కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలు ప్రకటించిన పంటలను సరిగ్గా కొనటం లేదనీ, పండించిన పంటల్లో 30 శాతం కూడా సేకరించడం లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఎత్తిచూపారు. పంటల కొనుగోళ్లపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని సీపీఐ(ఎం) నేతలకు సూచించారు. సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఎంతో సీపీఐ(ఎం) బృందం భేటీ అయింది. ఈ భేటీలో ఎంపీ వేం నరేందర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..రైతులు పండించిన ప్రతి గింజనూ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీనిచ్చారు. బెంగాల్ ఎన్నికల వల్ల కొంత హమాలీల కొరత ఏర్పడిందనీ, ఎండ వల్ల మధ్యాహ్నం సమయంలో పని జరగట్లేదనీ, ఫలితంగానే పంటల కొనుగోళ్లలో కొంత ఆలస్యం అవుతుందని చెప్పారు. పంటల కొనుగోళ్లపై నిరంతరం సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు. 500 రూపాయల బోనస్ ఇచ్చి సన్న వడ్లు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. మొక్కజొన్న ను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. మూసీ నిర్వాసితులకు స్థానికం గానే - మిగతా 2లో..



## గోదావరి కాలుష్య నివారణకు టాస్క్‌ఫోర్స్

- రూ.వంద కోట్ల బడ్జెట్ కేటాయింపు
- పుష్కరాల సన్నద్ధతపై సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

2లో

## ఇంధన ధరల పెంపు దోపిడీ

- మోదీ సర్కార్‌పై షర్మిల ఫైర్..
- 10 రోజుల్లో నాలుగోసారి పెరిగిన ఇంధన ధరలు
- వ్యాట్, రోడ్ సెస్ తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్
- ప్రజలపై రూ.1000 కోట్ల అదనపు భారం మోపుతున్న కేంద్రం: షర్మిల

2లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# ఘనంగా 'పద్మ' అవార్డుల ప్రదానోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమంలో అవార్డులను అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, కుమారస్వామి, గజేంద్రసింగ్ షెకావత్ తదితరులు పాల్గొన్నారు.

# ద్రవ్యోల్బణపు సూత్రధారి మోడీ మళ్లీ విజృంభించారు

(మొదటి పేజీ తరువాయి)

ఫైర్ అయ్యారు. ఈ ప్రభుత్వం పౌరుల జేబుల్ని రహస్యంగా దోచుకుంటుంది అని రాహుల్ ఆరోపించారు. ఎన్నికల సమయంలో ధరల్ని అదుపులో ఉంచి.. అనంతరం విడతల వారీగా పెంచుతున్నారని ఆయన ఎత్తిచూపారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీని ద్రవ్యోల్బణపు సూత్రధారిగా రాహుల్ అభివర్ణించారు. రాబోయే ఆర్థిక సంక్షోభం గురించి తాను హెచ్చరించానని, అయితే ఆ సమయంలో ప్రధాని ఎన్నికల ప్రచారంపైనేదృష్టి పెట్టారని రాహుల్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. 'ఎన్నికల ఫలితాల తర్వాత 'ద్రవ్యోల్బణపు సూత్రధారి మోడీ మళ్లీ విజృంభించారు. వారు పెట్రోల్, డీజిల్ ధరల్ని విడతలవారీగా పెంచుతూ మీ జేబుల్ని రహస్యంగా దోచుకుంటున్నారు. ఎన్నికలు ముగిసిన వెంటనే పెట్రోల్ డీజిల్ ధరలు రూ. 8 పెంచారు. ఈ పెరుగుదల ఇలాగే కొనసాగుతూ ఉంటుంది. ద్రవ్యోల్బణపు సూత్రధారి మోడీ చేసే ఏకైక పని ఆయన ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేయడం.. మిగతా సమయంతా ప్రజల జేబులపై దాడి చేయడమే అని రాహుల్ ఎక్స్ పోస్టులో మోడీపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. కాగా, పెట్రోల్, డీజిల్ ధరలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్న?జన ఖర్గే కూడా కేంద్రంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రతి ఇంధన ధరల పెంపు గృహ బడ్జెట్‌లపై మరో పెద్ద దెబ్బ. ఇది ఆర్థిక వ్యవస్థలోని ప్రతి అంశంపై గొలుసుకట్టులా ప్రభావం చూపుతుంది. రైతుల నుండి ఎంఎస్ఎంఇల వరకు.. ఇలా సమాజంలోని ప్రతి వర్గం బిజెపి దోపిడీ భారాన్ని మోస్తోంది అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

# సిద్ధరామయ్యకు ఢిల్లీ నుంచి పిలుపు..

**బెంగళూరు – సూర్య వాస్తవం**

కర్ణాటక కాంగ్రెస్‌లో కొంతకాలంగా కొనసాగుతున్న ఊహాగానాలకు బలం చేకూరుస్తూ కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను పార్టీ హైకమాండ్ ఢిల్లీకి పిలిచింది. మే 26న ఢిల్లీకి రావాలని ఆయనకు ఆదేశాలు అందినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికలపై చర్చించేందుకే ఈ సమావేశమని అధికారికంగా చెబుతున్నప్పటికీ, దీని వెనుక ఇతర రాజకీయ కారణాలు ఉన్నాయనే ప్రచారం జోరుగా సాగుతోంది. కేబినెట్ పునర్వ్యవస్థీకరణ, అధికార పంపకాల ఒప్పందాలు, విధాన మండలి ఎన్నికలకు అభ్యర్థుల ఎంపిక వంటి కీలక అంశాలపై ఈ పర్యటనలో చర్చ జరిగే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ పరిణామం కర్ణాటక కాంగ్రెస్‌లో కొత్త రాజకీయ చర్చకు దారితీసింది. ఈ విషయంపై డిప్యూటీ సీఎం, కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం సిద్ధరామయ్యను ఢిల్లీకి పిలిచిన విషయం తనకు తెలియదని ఆదివారం మీడియా వద్ద అన్నారు. "ఈ విషయం గురించి నాకేమీ సమాచారం లేదు. అది రాజ్యసభ ఎన్నికల గురించా? లేక నాయకత్వ మార్పు గురించా? అనేది కూడా నాకు తెలియదు" అని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు, హోంమంత్రి జి.పరమేశ్వర నాయకత్వ మార్పు ఊహాగానాలను కొట్టిపారేశారు. ముఖ్యమంత్రి పదవిపై ఎలాంటి నిర్ణయమైనా హైకమాండే తీసుకుంటుందని, అసలు నాయకత్వ మార్పు గురించి ఎవరు ప్రశ్న లేవనెత్తారని ఆయన అన్నారు. కాగా, బీజేపీ నేత రాధా మోహన్ దాస్ అగర్వాల్ మాత్రం, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తన రాజకీయ ప్రయోజనాల కోసం సిద్ధరామయ్య, శివకుమార్‌ల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు.

# 'ఇంకా పాఠాలు నేర్చుకోలేదు'..

(మొదటి పేజీ తరువాయి)

లోపభూయిష్టంగా మారిన ఎన్‌టీఏ స్థానంలో సరికొత్త వ్యవస్థను తీసుకురావాలని లేదా దాన్ని పూర్తిగా ప్రక్షాళన చేయాలని కోర్టును కోరారు. నీట్ యూజీ పరీక్షలను కట్టుదిట్టంగా, స్వతంత్రంగా నిర్వహించేలా ఒక పటిష్ఠమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని పిటిషన్‌లో డిమాండ్ చేశారు.

### మూడు రోజుల్లో అఫిడవిట్

గత నీట్ పేపర్ లీక్ వివాదం తర్వాత పరీక్షల పర్యవేక్షణ కోసం కోర్టు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. గతేడాది నవంబర్ 14న ఏర్పాటైన ఈ మానిటరింగ్ కమిటీ చేసిన సిఫార్సులను ఎంతవరకు అమలు చేశారో స్పష్టం చేస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఎన్‌టీఏను ఆదేశించింది. ఈ కమిటీకి నేతృత్వం వహించిన జస్టిస్ రాధాకృష్ణన్ కూడా సిఫార్సుల అమలుపై తీసుకున్న చర్యలను కోర్టుకు వివరించాల్సి ఉంటుంది. ఈ అఫిడవిట్లను మూడు రోజుల్లోగా సమర్పించాలని గడువు విధించింది.

# పంటల కొనుగోళ్లపై కేంద్రాన్ని నిలదీయండి

(మొదటి పేజీ తరువాయి)

నివాసాలు మంజూరు చేస్తామని తెలిపారు. మూసీపైన బీఆర్ఎస్, బీజేపీలు రాజకీయం చేస్తున్నాయని విమర్శించారు. మూసీ కాలుష్యం వల్ల నల్లగొండ ప్రజలు రోగాల బారిన పడుతున్నా ఆ పార్టీలకు పట్టదా? అని నిలదీశారు. నగర ప్రజలకు క్వాలిటీ లైఫ్ ఇవ్వడమే తమ ప్రభుత్వ ఉద్దేశ్యమని చెప్పారు. మూసీని అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామనీ, మూసీ ప్రాజెక్ట్ వల్ల యువత కు ఉపాధి లభిస్తుందని చెప్పారు. ప్రభుత్వ విద్యను ప్రక్ష్?ళన చేస్తున్నామనీ, నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన బ్రేక్ ఫాస్ట్,భోజనం అందిస్తున్నామని చెప్పారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తున్నామనీ, ఆరుట్ల స్కూల్ ను సీపీఐ(ఎం) నేతలు ఒకసారి సందర్శించాలని కోరారు.

# అవకాశాలను వినియోగించుకోండి

(మొదటి పేజీ తరువాయి)

ం ప్రాంతాల్లో ఏర్పాటైన ఎంఎస్ఎంఈల ద్వారా తయారైన ఉత్పత్తులను ప్రపంచ విపణికి చేర్చేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ఊపిరిగా ఎంఎస్ఎంఇ రంగం ఉందని, భారీ పరిశ్రమలు దేశానికి ప్రతిష్ఠ తీసుకువస్తే, సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలు లక్షల మందికి జీవనోపాధిని కలిగిస్తాయని అన్నారు. రాష్ట్రంలో వనరులకు, అవకాశాలకు కొదవ లేదని, వీటిని వినియోగించుకునేలా ఎంఎస్ఎం ఇలకు అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, రైల్వే లాంటి లాజిస్టిక్స్ కూడా అందుబాటులో ఉన్నాయని. ఈ సదస్సు కొత్త ఆవిష్కరణలకు వేదిక కావాలని పిలుపునిచ్చారు.

### 38 ఎంఎస్ఎంఇ పార్కులకు శంకుస్థాపన

ఈ సందర్భంగా 38 ఎంఎస్ఎంఇ పార్కులకు సిఎం శంకుస్థాపన చేశారు. పారిశ్రామిక యూనిట్లను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ నియోజకవర్గంలోనూ 175 ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేయాలని నిర్ణయించగా ఇప్పటికే 100 పార్కులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు జరిగాయన్నారు. మిగిలిన వాటిని జూలై నాటికి శంకుస్థాపనలు చేసి అన్ని మౌలిక వసతులూ కల్పిస్తామని చెప్పారు.

### భారీ ఒప్పందాలు

ఆర్టీఐహెచ్ ఆధ్వర్యంలో నడిచే రూరల్ అవుట్ పోస్టులను కూడా సీఎం ఆవిష్కరించారు. మంగళగిరి, పిఠాపురం, కుప్పంలో రుటాగ్ ఈ స్మార్ట్ విలేజ్ సెంటర్లను పైలట్ గా ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంక్యుబేషన్ కేంద్రాలుగా ఈ ఆర్ఎస్వీ కేంద్రాలు పనిచేయనున్నాయి. ఆర్టీఐహెచ్ తో కలిసి కియా ఇండియా సంస్థ అడ్వాన్స్‌డ్ ప్రోటో టైపింగ్ ఇన్నోవేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. వివిధ స్టార్టప్ లకు చేయూత ఇచ్చేలా హై ఎండ్ ప్రెసిషన్ మాన్యుఫాక్చరింగ్ ప్రోటోటైపింగ్ ఫెసిలిటీని కియా ఏర్పాటు చేయనుంది. డీప్ టెక్ స్టార్టప్ లకు ఆర్థిక సహకారం అందించేలా ఆర్టీఐహెచ్ తో కలిసి సిడ్బీ రూ.20 కోట్ల సీడ్ ఫండ్ ప్రోగ్రామ్ ను కూడా ప్రారంభించనుంది. దీనికి సంబంధించి సిడ్బీ బ్యాంక్ ముందుకు వచ్చింది. రాష్ట్రంలో 1 లక్ష మంది ఎంఎస్ఎంఈ డిజిటల్ మెచ్యూరిటీ అసెస్మెంట్ లో భాగంగా వివిధ కళాశాలల్లో 50 డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ -- ఐటీ శాఖల మధ్య ఒప్పందం కుదిరింది. వీటితో పాటు వెయ్యి ఎంఎస్ఎంఈ ఎనర్జీ, వాటర్ ఆడిట్స్, ఎంఎస్ఎంఈ క్లస్టర్స్ లో డయాగ్నొస్టిక్స్ నిర్వహించేందుకు ఎస్సెల్ సంస్థ ఒప్పందం చేసుకుంది. రాష్ట్రంలోని 750 ఎంఎస్ఎంఈలతో పాటు 3,125 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా రూ.200 కోట్ల వ్యయంతో క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం చేపట్టాలని నిర్ణయించారు. దివ్యాంగ యువతకు ఎంట్రప్రెన్యూర్ షిప్ ట్రైనింగ్ ఇచ్చేలా కార్యాచరణ చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, టీజీ భరత్, డీబీవీ స్వామి సహా ప్రజాప్రతినిధులు, ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పోరేషన్ సిఇఓ, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ సహా ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### అంబేద్కర్ కళా వేదిక ప్రారంభం

అంతకుముందు 4.4 ఎకరాల్లో 1.45 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన అంబేద్కర్ కళావేదికను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఒకేసారి 1500 మంది హాజరై కార్యక్రమాలు నిర్వహించుకునేలా కన్వెన్షన్ సెంటర్ నిర్మించటం ఆనందకరమన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో రాష్ట్రంలో మరో ఐదు కన్వెన్షన్ సెంటర్లు నిర్మించనున్నట్టు సీఎం వెల్లడించారు.

# వచ్చే దశాబ్దం కఠిన కాలమే

**ముంబయి – సూర్య వాస్తవం**

ప్రపంచ వాణిజ్యం, పరిశ్రమలకు రాబోయే దశాబ్దం అత్యంత సవాలుతో కూడుకున్నదని అని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ హెచ్చరించారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఇటీవలి దశాబ్దాల కాలంలోనే అత్యంత అనిశ్చితి స్థితిని ఎదుర్కొంటోందన్నారు. సోమ వారం ముంబయిలో జరిగిన టెక్స్‌ప్రోసిల్ ఎక్స్‌పోర్ట్స్ అవా ర్డుల ప్రధానోత్సవంలో మంత్రి మాట్లాడుతూ.. పెరుగు తున్న స్వదేశీ రక్షణవాదం, వాతావరణ మార్పులు, సరఫరా గొలుసుల అస్థిరత వంటివి ఎగుమతిదారులు, తయారీ దారులకు ప్రధాన ఆందోళనలుగా మారాయని ఆమె పేర్కొన్నారు. పలు దేశాలు ఎక్కువగా నాన్ టారిఫ్ అడ్డంకులను, రక్షణవాద చర్యలను అవలంబిస్తున్నాయ న్నారు. ఇది భారతదేశం వంటి ఎగుమతి దేశాలకు ప్రపంచవ్యాప్త పోటీని మరింత తీవ్రంగా, సంక్లిష్టంగా మారుస్తోందని మంత్రి అన్నారు. వాతావరణ మార్పులు, సరఫరా వ్యవస్థలో ఆటంకాలు, ఎఐ వంటివి ప్రపంచ వ్యాప్తంగా పరిశ్రమలను కొత్త పుంతలు తొక్కిస్తున్నాయని మంత్రి చెప్పారు. అయినప్పటికీ సంక్షోభాలు కొత్త అవకాశాలను కూడా సృష్టిస్తాయన్నారు. మారుతున్న వినియోగదారుల ప్రాధాన్యతలు, ప్రపంచ సరఫరా విధానాల నుండి ప్రయోజనం పొందడానికి భారత్ అనుకూలమైన స్థితిలో ఉందన్నారు. ఎఐ, ఆటోమేషన్లు ప్రపంచ వస్త్ర పరిశ్రమను వేగంగా మారుస్తున్నాయన్నారు. అదే సమయంలో సాంకేతిక పురోగతులు వివిధ దేశాలలో కార్మిక వ్యయాలను స్థిరంగా తగ్గిస్తున్నాయని మంత్రి పేర్కొ న్నారు. ఇటువంటి వాతావరణంలో ప్రపంచవ్యాప్తంగా పోటీని తట్టుకుని నిలబడటానికి భారతీయ వస్త్ర ఎగుమతి దారులు నైపుణ్యాలు, ఆవిష్కరణలు, డిజైన్ సామర్థ్యాలపై పెద్ద ఎత్తున దూకుడుగా పెట్టుబడులు పెట్టాలని సూచిం చారు. అనిశ్చిత వాతావరణం ఉన్నప్పటికీ భారతదేశ ఎగుమతులు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని సీతారామన్ నొక్కి చెప్పారు. వృద్ధి అవకాశాలను సృష్టించడానికి, మారుతున్న ప్రపంచ డిమాండ్ విధానాలకు అనుగుణంగా పరిశ్రమలు తమను తాము మలచుకునేలా చేయడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఆమె తెలిపారు.

### '3ఎఫ్'లపై దృష్టి పెట్టాలి

పశ్చిమాసియా సంక్షోభం తర్వాత అంతర్జాతీయ మార్కెట్‌లో ఎరువుల ధరలు ఊహించని విధంగా పెరిగాయని మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలంతా ఫ్యూయల్ (ఇంధనం), ఫెర్టిలైజర్ (ఎరువులు), ఫారెక్స్ (విదేశీ మారక నిల్వలు) (3ఎఫ్)ల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె కోరారు. సిడ్బీ 37వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో ఆర్థిక మంత్రి మాట్లాడుతూ.. పశ్చిమ ఆసియా సంక్షోభం అనేది కేవలం దౌత్యపరమైన లేదా భౌగోళిక రాజకీయ సమస్య మాత్రమే కాదన్నారు. ఇది సామాన్య ప్రజలపై, చిన్న వ్యాపారాలపై దీర్ఘ ప్రభావాన్ని చూపుతోందని అన్నారు. ఇది భారతదేశంతో సహా పలు దేశాలకు సవాలుగా మారుతోందని పేర్కొన్నారు. ఫిబ్రవరి చివరిలో ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ ఉమ్మడి దాడితో ప్రారంభమైన ఈ సంక్షోభం.. దాదాపు 80-90 రోజులుగా కొనసాగుతూ వస్తువుల ధరలపై తీవ్ర ప్రభావం చూపిస్తోందని ఆమె చెప్పారు. గత మూడు నెలలుగా ముడి చమురు ధరలు గరిష్ఠ స్థాయిల్లో హెచ్చుతగ్గులకు లోనవుతుండగా, ఎరువుల ధరలు కూడా భారీగా పెరిగాయని వివరించారు. బంగారం ధరలు కూడా భారీగా పెరిగాయన్నారు. విలువైన లోహాలను కొనుగోలు చేయడం వల్ల దేశ విదేశీ మారక నిల్వలు తగ్గిపోతాయని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత తరుణంలో ఇంధనం, ఎరువులు, ఫారెక్స్ లపై దృష్టి పెట్టడం చాలా కీలకమని ఆమె స్పష్టం చేశారు. ఇన్ని అనిశ్చితులు చిన్న తరహా పరిశ్రమల వ్యాపార ప్రణాళికలకు సవాళ్లుగా మారుతున్నాయని ఆమె జోడించారు.

# గోదావరి కాలుష్య నివారణకు టాస్క్‌ఫోర్స్

**- రూ.వంద కోట్ల బడ్జెట్ కేటాయింపు**

**- పుష్కరాల సన్నద్ధతపై సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**

**రాజమహేంద్రవరం– సూర్య వాస్తవం**

గోదావరి నదిలో కాలుష్య నివారణకు అంతర్ జిల్లా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు ఆదేశించారు. క్షేత్రస్థాయి సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారాలను సూచించేలా ఈ టాస్క్‌ఫోర్స్ పని చేయాలని సూచించారు. గోదావరి నది కాలుష్యం నివారణ, పుష్కరాల సన్నద్ధతపై తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయనతో పాటు మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ గోదావరి నదిని కాలుష్యం నుంచి రక్షించడం అందరి బాధ్యతన్నారు. టాస్క్‌ఫోర్స్ ఇచ్చే నివేదికలు, సూచనలు క్షేత్ర స్థాయిలో వేగంగా అమలయ్యేలా చూడాలని సూచించారు. గోదావరి ప్రవహించే ఆరు జిల్లాల పరిధిలో కాలుష్య నియంత్రణ చర్యల కోసం పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ద్వారా రూ.వంద కోట్ల ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయిస్తున్నట్టు తెలిపారు. పుష్కరాలు దగ్గరకు వచ్చాక హడావుడిగా టెండర్లు పిలిచి, నాణ్యత లేకుండా తాత్కాలికంగా ఘాట్లు, కట్టడాలు కడితే అవి కూలిపోయి యాత్రికుల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. గతంలో అలాంటి సంఘటనలు చూశామని, మరలా ఆ పరిస్థితులు పునరావృతం కాకుండా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. పది కోట్ల మంది యాత్రికులు వస్తారనే అంచనా ఉందని, దీనికి తగ్గట్లుగా ఏర్పాట్లు ఉండాలన్నారు. గోదావరి అంటే ఒక్క రాజమండ్రే కాదన్నారు. గోదావరి ప్రవహించే ఆరు జిల్లాల పరిధిలో అత్యంత ప్రాధాన్యత కలిగిన 285 గ్రామ పంచాయతీలను అధికారులు గుర్తించారని, ఆయా గ్రామాల్లోని పుష్కర ఘాట్లను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. దీని కోసం ఆయా పంచాయతీలకు ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తామన్నారు. తొలుత ఆయన రాజమహేంద్రవరం, నిడదవోలు, ధవళేశ్వరంలో పుష్కర ఘాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, ఎంఎల్ఎలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్ బత్తుల బలరామకృష్ణ నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, వేగుళ్ల జోగేశ్వరరావు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ, కలెక్టర్ కీర్తి చేకూరి పాల్గొన్నారు.

# ఇంధన ధరల పెంపు దోపిడీ

**- మోదీ సర్కార్‌పై షర్మిల ఫైర్..**

**- 10 రోజుల్లో నాలుగోసారి పెరిగిన ఇంధన ధరలు**

**- వ్యాట్, రోడ్ సెస్ తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్**

**- ప్రజలపై రూ.1000 కోట్ల అదనపు భారం మోపుతున్న కేంద్రం: షర్మిల**

**విజయవాడ– సూర్య వాస్తవం**




ఇంధన ధరల పెంపుపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆమె, ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్ ధరల పేరుతో కేంద్ర ప్రభుత్వం "వాయిదాల పద్ధతిలో దోపిడీ" చేస్తోందని మండిపడ్డారు.గత 10 రోజుల్లో వరుసగా నాలుగు సార్లు ఇంధన ధరలు పెంచడం అత్యంత దారుణమని షర్మిల వ్యాఖ్యానించారు. రోజుకు దాదాపు రూ.1000 కోట్ల అదనపు భారాన్ని ప్రజలపై మోపుతున్నారని ఆరోపించారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వానికి ప్రజల కష్టాలు కనిపించడం లేదన్నారు.ఇంధన ధరల పెంపు వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె పేర్కొన్నారు. ప్రజల సంపాదనను లాక్కొని పేదలను మరింత కష్టాల్లోకి నెట్టేస్తున్నారని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు కూడా భారీగా పెరుగుతున్నాయని చెప్పారు.కాంగ్రెస్ హయాంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ తీసుకున్న నిర్ణయాలను షర్మిల ఈ సందర్భంగా ప్రస్తావించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగినప్పుడు మొత్తం భారాన్ని ప్రజలపై వేయకుండా ప్రభుత్వం, ఆయిల్ కంపెనీలు, ప్రజలు కలిసి భరించే విధంగా నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు మొత్తం భారాన్ని ప్రజలపైనే మోపడం మోదీ ప్రభుత్వ దుర్మార్గ పాలనకు నిదర్శనమని అన్నారు. చమురు ధరలు తగ్గినప్పుడు లాభాలను పొందిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు ధరలు పెరిగాయని చెబుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందని షర్మిల విమర్శించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో లీటరు పెట్రోల్ ధర రూ.117.19కు, డీజిల్ ధర రూ.104.88కు చేరిందని తెలిపారు. దేశంలోనే ఏపీలో ఇంధన ధరలు అత్యధికంగా ఉన్నాయని ఆరోపించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై కూడా షర్మిల విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వం భారం మోపుతున్నా సీఎం చంద్రబాబు నాయుడు మౌనం వహించడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్రంలో అధికంగా వసూలు చేస్తున్న రూ.4 వ్యాట్, రూ.1 రోడ్ సెస్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రజలకు కొంతైనా ఉపశమనం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మరోసారి కోరుతున్నామని షర్మిల స్పష్టం చేశారు.

# షేక్ మకాంధర్ నాయిమా సాదియాకు ఘన సన్మానం



**అనంతపురం – సూర్య వాస్తవం :** రాష్ట్రం లోనే తాలీం ఏ హునర్ టాలెంట్ టెస్ట్ పరీక్షలలో మొదటి ర్యాంకు సాధించిన అనంతపురం విద్యార్థిని కుమారి షేక్ మకాంధర్ నాయిమా సాదియా కు రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు కే.ఎం షకీల్ షఫీ మాజీ కౌన్సిలర్ మాసుం బాబా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....విద్యార్థినికి జీవితకాలం తన ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం చేయడానికి జామియా మసీదు ముతువల్లిగా విద్యార్థిని చదువులు కొరకు అవసరమైన ఆర్థిక భారాన్ని జామియా మసీదు తరపున సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. విద్యార్థినికి రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ వీడియో కాల్ లో మాట్లాడి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి



**నాయుడుపేట– సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ సీనియర్ నాయకులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సోమవారం నెల్లూరులోని మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య నివాసంలో వైసీపీ నూతన రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డికి శాలవాకప్పి,పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట మండల అధ్యక్షుడు ఒట్టూరు కిషోర్ యాదవ్,నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, పెళ్ళకూరు ఎంపిపి శేఖర్ రెడ్డి,వైసీపీ ఓజిలి మండల అధ్యక్షులు పాదర్తి హరినాధ్ రెడ్డి, వైసీపీ నాయకులు జెట్టి వేణు యాదవ్,వి.మునుస్వామి నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సీనియర్ నేత జీపీ కొండయ్య చౌదరి ఆకస్మిక మృతి

### - నివాళులు అర్పించిన ఆర్థిమంత్రి



**వజ్రకరూరు– సూర్య వాస్తవం :** వజ్రకరూరు మండలంలోనే కాకుండా స్థానిక రాజకీయ వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. పార్టీకి, స్థానిక ప్రజలకు ఎంతో కాలంగా సేవలు అందించిన సీనియర్ నేత జీపీ కొండయ్య చౌదరి మరణం తీరని లోటు అని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు స్వయంగా వారి గ్రామానికి వెళ్లి, మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు , పార్టీ శ్రేణుల పట్ల ఆయనకున్న నిబద్ధతను తెలియజేస్తోంది. జీపీ కొండయ్య చౌదరి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ కష్టాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకుందాం.

# అగళి మండల రేషన్ షాప్ డీలర్ల నూతన కమిటీ ఎన్నిక



**మడకశిర – సూర్య వాస్తవం:** అగళి మండలంలోని ప్రభుత్వ రేషన్ షాప్ డీలర్లు అందరూ సమిష్టిగా, ఐకమత్యం తో సమావేశమై తమ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**నూతన కార్యవర్గం వివరాలు**

అధ్యక్షుడు: బసవరాజ్ గౌడ, అగళి షాప్ డీలర్, ఉపాధ్యక్షుడు: రమేష్ కోడిపల్లి షాప్ డీలర్, ఈ ఎన్నికల కార్యక్రమంలో మండలంలోని రేషన్ షాప్ డీలర్లతో పాటు పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, క్లస్టర్ ఇంచార్జ్ శివన్న, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు ఒ సింగల్ విండో డైరెక్టర్ శివప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్, శివరాములు తెలుగుదేశం పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి, రాజన్న, మండలంలోని రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి ఈ నూతన కమిటీ ఐకమత్యంతో కృషి చేస్తుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

# స్వదేశీలపై ద్వేషం ఎందుకు.?

**-సూఫీ మతగురువు అల్తాఫ్ బాబా సూటి ప్రశ్న..**
**-త్యాగాలకు ముస్లింలు సిద్ధం**
**- పూర్తి నిషేధానికి డిమాండ్**



**సూర్యవాస్తవం, ప్రతినిధి– ఇబ్రహీంపట్నం, ఎన్టీఆర్ జిల్లా:** ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని రాష్ట్ర అహలె సున్నతుల్ జమాత్ కన్వీనర్,సూఫీ మత గురువు షేక్ అల్తాఫ్ బాబా డిమాండ్ చేశారు. స్థానిక ఇబ్రహీంపట్నంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. బక్రీదు సమయంలో కాదు, ఎప్పుడు కూడా ఆవు మాంసం భారతదేశంలో ముస్లింలు తినకుండా ఉండడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. దేశ పాలకులకు చిత్తశుద్ధి ఉంటే అవును జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆవులను సంరక్షించేందుకు ప్రతిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. పవిత్రంగా చూసుకునే ఆవులను రోడ్లమీద వదలకుండా చూడాలన్నారు. అనేక ఆవులు చెత్త కుండీల వద్ద ప్లాస్టిక్ తింటూ అనారోగ్య పాలవటం బాధాకరం అన్నారు. కేవలం భారత దేశం లో ఆవు మాసం తినేవాళ్ళని ద్వేషించి, ప్రపంచవ్యాప్తంగా ఆవు మాసం తినే వాళ్ళ పై ప్రేమ న్యాయం కాదన్నారు.ముస్లింలు బక్రీద్ పండగ ప్రశాంతంగా సంతోషంగా జరుపుకోవాలని అల్తాఫ్ బాబా విజ్ఞప్తి చేశారు. కొంతమంది ముస్లిం ధనవంతుల చేష్టల వలన మొత్తం సమాజానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. ముస్లిం ధనవంతులు బక్రీద్ పండగ ఖుర్బానీ మాంసం పేదవాళ్లకు పంచాలన్నారు. కొందరు పేరుకోసం .. పేదలకు, మదర్సాలకు ఆవు మాసం ఖుర్బానీ ఇస్తున్నారని ఇది సరికాదన్నారు. ఇళ్లల్లో మాత్రం మేకలు గొర్రెలు ఖుర్బానీ ఇస్తున్నారన్నారు. ఆవు లను పూజించే వారు ఆవు ని జాతీయ జంతువుగా చట్టం తెచ్చేంత వరకు పోరాడాలని అవసరమైతే వారు చేసే పోరాటానికి పూర్తిగా తమవంతు మద్దతు ఉంటుందని అల్తాఫ్ బాబా తెలిపారు.

# సర్వేయర్ సారు.. స్టైలే వేరు..



- రీసర్వే అంతా బూటకం....!
- రీ సర్వే చేసినట్లు సంతకాలు చేయమంటున్న సర్వేయర్
- పొలంపైన రీసర్వే చేయకుండా కాలయాపన
- సర్వేయర్..... ఆడిందే... అట - గగ్గోలు పెడుతున్న రైతులు

**పామిడి –సూర్య వాస్తవం :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే పథకాన్ని అధికారులు నీరు కారుస్తున్నారని, మండలంలోని సొరకాయలపేట గ్రామానికి చెందిన రైతులు సాదం రామాంజనేయులు, రాగే. కొండయ్య, అంజి వెంకట రాముడు తదితరులు వాపోతున్నారు. వంకరాజుకాలువ గ్రామం పొలంలో గల సర్వే నంబర్ 37-ఏ, 37-బిలో దాదాపు 25 ఎకరములు కలదని, అందులో 15 మంది రైతులు ఉన్నారని, రీసర్వే బృందం మాపొలాన్ని సర్వే చేయకుండా చేశామని భూకాయిస్తున్నారని, రైతులకు నోటీసులు ఇవ్వకుండా పొలం పైకి రాకుండా రీసర్వే చేసినట్లు రైతులను సంతకాలు చేయమనడం రైతుల యొక్క దౌర్భాగ్యమా,లేక రీసర్వే పథకం యొక్క దౌర్భాగ్యమని ఆ రైతులు వాపోతున్నారు. ఈ విషయమై సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజాసమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్సన్)లో అర్జీ ఇవ్వగా తహసిల్దార్ షర్మిల సంబంధిత అధికారి మండల సర్వేయర్ మురళీధర్ కు రెఫర్ చేశారని, ఆయన పొలంలో ఏమున్నది అంతా ఆఫీసులోనే ఉన్నది రైతులందరూ తమ తమ పట్టాదార్ పాస్ పుస్తకాలు తీసుకొని ఆఫీసుకు రాండి ఇక్కడే కొలతలు చేస్తా పరిష్కారం చేస్తాం అంటూ సమాధానం ఇస్తున్నాడని ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు. మేమందరం తెలుగుదేశం పార్టీకి చెందిన రైతులం కావడంతో మాకు మాత్రమే అధికారులు ఇలా చేస్తుండడం భావ్యం కాదన్నారు. అధికారులు మా పట్ల చూపుతున్న నిర్లక్ష్యం, అవహేళన వైఖరి మమ్ములను వేదనకు గురి చేసిందని, ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సమ స్యను గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆర్డీవో,జిల్లా కలెక్టర్ లదృష్టికి తీసుకుపోతామన్నారు.





# శభాష్..సీఎం విజయ్

**- బాలికపై అత్యాచారం జోకులు వేసిన ముగ్గురు ఐపీఎస్‌లు**
**- ముగ్గురిపైనా సస్పెన్షన్ వేటు వేసిన తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్**





**తమిళనాడు– సూర్య వాస్తవం:**

కోయంబత్తూర్ జిల్లాలో ఓ పదేళ్ల బాలికపై ఘోరం జరిగింది. ఆమెను కొంతమంది వ్యక్తులు అపహరించి.. అత్యంత క్రూరానికి పాల్పడ్డారు. ఈ సంఘటన తమిళనాడు రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ సంఘటనపై ముఖ్యమంత్రి విజయ్ వెంటనే స్పందించారు. అంతేకాదు జరిగిన ఘటనపై తీవ్రమైన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి సంబంధిత ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కేసులో పోలీసులు వేగంగా వ్యవహరించారు. నేరుగా ముఖ్యమంత్రి నుంచి ఆదేశాలు రావడంతో విచారణను వేగవంతం చేశారు. ఫలితంగా ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. ఈ కేసు కు సంబంధించిన విషయాలను చెప్పడానికి నిన్న ఒక మహిళ ఐజీ అధికారి.. ఇద్దరు ఐపీఎస్ అధికారులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. దానికంటే ముందు వారు ముగ్గురు నవ్వుతూ కనిపించారు. ముఖ్యంగా మహిళ ఐజీ అధికారి అయితే తోటి ఐపీఎస్ అధికారులతో సరదాగా నవ్వుతూ ముచ్చటించారు. గోర్లు గిల్లుతూ.. ఈ సంఘటనపై అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఆ మహిళ ఐజీ అధికారి వ్యవహరించిన తీర్పట్ల సోషల్ మీడియాలో విపరీతంగా విమర్శలు వచ్చాయి. ఒక బాలిక చనిపోతే కొంచెం కూడా మానవత్వం లేదా అంటూ నెటిజన్లు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నువ్వు కూడా ఒక మహిళవే కదా.. నీక్కూడా పెళ్లయి ఉంటుంది కదా.. నీకు పిల్లలు ఉండి ఉంటారు కదా.. ఒకవేళ జరిగిన ఘటనలో చనిపోయింది నీ కూతురైతే నువ్వు ఇలానే వ్యవహరిస్తావా అంటూ సోషల్ మీడియాలో విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఇది కాస్త ముఖ్యమంత్రి విజయ్‌దృష్టికి వెళ్లిపోయాయి.

విజయ్ వెంటనే స్పందించారు. ఆ ముగ్గురు ఐపీఎస్ అధికారులను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఒక కేసు వ్యవహారంలో పోలీసులు నిజాలు చెప్పేటప్పుడు ఇలా వ్యవహరించకూడదని సూచించారు. ప్రజలకు పోలీసులు జవాబుదారీగా ఉండాలని.. శాంతి భద్రతలను పరిరక్షించాలని సూచించారు. దారుణంగా వ్యవహరించే అధికారుల మీద ఏమాత్రం జాలి చూపించాల్సిన అవసరం లేదని విజయ్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు తన ట్విట్టర్ ఖాతాలో సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. జరిగిన ఘటనపై తాను విచారం వ్యక్తం చేస్తున్నానని.. పోలీసులు ఇకపై ఇలా వ్యవహరించకూడదని ఆయన సూచించారు. అందువల్లే ఆ ముగ్గురు అధికారులపై సస్పెండ్ వేటు వేస్తున్నట్టు వెల్లడించారు.

విజయ్ తీసుకున్న నిర్ణయం పట్ల దేశవ్యాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయి. విజయ్ ని చూసి మిగతా ముఖ్యమంత్రులు నేర్చుకోవాలని నెటిజన్లు హితవు పలుకుతున్నారు..”విజయ్ ఏమాత్రం నిర్లక్ష్యం వహించలేదు. ఆ ముగ్గురు పోలీసు అధికారులను సస్పెండ్ చేయించాడు. దీనిని బట్టి పోలీసులు ఎలా ఉండాలో.. ఎలా ఉండకూడదో తెలుసుకుంటారని” నెటిజన్లు సోషల్ మీడియాలో వ్యాఖ్యానిస్తున్నారు.

# బక్రీద్ సందర్భంగా ఆవులు, దూడలు, ఒంటెల వధ నిషేధం

-ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడును..

- జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్



**అనంతపురం-సూర్య వాస్తవం :** బక్రీద్ సందర్భంగా ఆవులు, దూడలు, ఒంటెల వధ నిషేధం మరియు చట్టరీత్యా నేరం అని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బక్రీద్ సందర్భంగా ఆవులు, దూడలు , ఒంటెల వధ నిషేధం మరియు చట్టరీత్యా నేరం అనే పోస్టర్ లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా ఆవులు, దూడలు ఒ ఒంటెల వధ నిషేధం మరియు చట్టరీత్యా నేరం అని, ఉల్లంఘించిన వారిపై జంతుహింస నివారణ చట్టం - 1960, ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధము మరియు పశు సంరక్షణ చట్టం -1977ల ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బక్రీద్ సందర్భంగా లైసెన్స్ ఉన్న వధశాలలో మాత్రమే పశువులను వధించాలన్నారు. పశువైద్యుల ధృవీకరణ పొందిన పశువులను మాత్రమే వధించాలన్నారు. జంతు సంక్షేమ చట్టాలు (రాజూ చాష్, 1960) మరియు రవాణా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, పశువులను మానవీయంగా రవాణా చేయాలని, స్థానిక మున్సిపల్ చట్టాలు ఖీూూ× నిబంధనలు పాటించాలని, అక్రమ వధ లేదా క్రూరత్వం కనిపిస్తే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. లైసెన్స్ లేని వధశాలలో లేదా అనుమతి లేని ప్రదేశాలలో పశువులను వధించకూడదన్నారు. చూడి పశువులను, మూడు నెలలలోపు దూడలను మరియు పశువైద్యుల ధృవీకరణ లేని పశువులను వధించకూడదని, ఒంటెలను మరియు గోవులను వధించకూడదన్నారు. పశువులకు అనవసరమైన నొప్పి లేదా బాధ కలిగించకండని, రాజూ చాష్, 1960 లేదా సంబంధిత నియమ నిబంధనలను ఉల్లంఘించరాదని, నియమాలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విషయమై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రమేష్ రెడ్డి, రామ్మోహన్, మల్లికార్జునరెడ్డి, ఆనంద్, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ పాలిటెక్నిక్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల



**బుక్కరాయసముద్రం - సూర్య వాస్తవం:** రెడ్డిపల్లి వ్యవసాయ శాఖ పాలిటెక్నిక్ కళాశాలలో వివిధ డిప్లమా కోర్సుల ప్రవేశానికి సంబంధించిన ముఖ్యమైన వివరాలు తెలిపిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వసుంధర ఈ నెల చివరి వరకు (మే 31 వరకు) దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది. అందుబాటులో ఉన్న కోర్సులు డిప్లమా ఇన్ అగ్రికల్చర్, డిప్లమా ఇన్ అగ్రికల్చరల్ టెక్నాలజీ, డిప్లమా ఇన్ ఆర్గానిక్ ఫార్మింగ్, డిప్లమో ఇన్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ వ్యవసాయ రంగంలో స్థిరపడాలనుకునే విద్యార్థులకు ఈ కోర్సులు చక్కని అవకాశాలను అందిస్తాయి. ఆసక్తి గల అభ్యర్థులు గడువు ముగిసేలోపు దరఖాస్తు చేసుకోవచ్చు

## 90శాతం సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు రైతులకు అందించాలి

- సింగనమల ఎమ్మార్వో కు వినతి పత్రం ఇచ్చిన రైతు సంఘం అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్



**శింగనమల- సూర్య వాస్తవం :** జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ, రైతులు భూములను దుక్కులు చేసుకొని విత్తనానికి సిద్ధమవుతున్నారు. అయితే ప్రభుత్వం రైతులకు సబ్సిడీతో అందించే వేరుశనగ కాయలు, ప్రత్యామ్నాయ విత్తనాలు ఇంతవరకు వ్యవసాయ శాఖ రైతు భరోసాకేంద్రాలు నందు సిద్ధం చేయలేదు ఖరీఫ్ ప్రారంభం అయినందున రైతు సేవా కేంద్రాలలో అన్ని రకాల విత్తనాలు 90% సబ్సిడీతో రైతులకు అందించాలన్నారు. ఎకరాకు మూడు బస్తాలు వేరుశనగ కాయలు అందించాలని. గతంలో వేరుశనగ పంట సాగు చేసి సకాలంలో వర్షాలు కురవక రైతులు తీవ్రంగా నష్టపోయారని. రైతుల దగ్గర డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా వారిని ప్రభుత్వం ఆదుకోవాలని విత్తనాలు ఎరువులు పురుగుమందులు 90% సబ్సిడీతో అందించాలని విత్తన శుద్ధి మందులను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయాలి. పండించిన పంటలకు మద్దతు ధర అందించడం లేదు అందువలన రైతులు నష్టపోవడం జరుగుతున్నది ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల్ని ఆదుకోవాలి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో నైనా ఇచ్చి కొనుగోలు చేయాలి ,అన్నదాత సుఖీభవ క్రింద రైతులకు 20 వేలు రూపాయలు అందించాలని రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని రైతు సంఘముగా డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎండి రాముడు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి చేనేత మధు, రైతు సంఘం నాయకులు వెంకటరెడ్డి, బండి వెంకట రాముడు, శ్రీనివాసులు, అనుమప్ప, లక్ష్మయ్య, రైతులు నరేంద్ర, పెద్దయ్య, ఓబులేసు నరసింహారెడ్డి, ముని,తదితరులు పాల్గొన్నారు.

## కేబుల్ వైర్లు చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని పట్టుకున్న సూరేపల్లి గ్రామస్తులు



**పుట్లూరు - సూర్య వాస్తవం :** మండల పరిధిలో గత కొన్ని నెలలుగా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న విద్యుత్ కేబుల్ వైర్ల దొంగతనాల కథ ఎట్టకేలకు ముగిసింది. సూరేపల్లి గ్రామ పరిధిలోని వ్యవసాయ పొలాల్లో, బోరు బావుల వద్ద విద్యుత్ కేబుల్ వైర్లను దొంగిలించేందుకు ప్రయత్నిస్తున్న ఒక దొంగను గ్రామస్తులు చాకచక్యంగా పట్టుకున్నారు. గత కొంతకాలంగా వరుస దొంగతనాలతో అప్రమత్తమైన రైతులు, గ్రామస్తులు పొలాల వద్ద నిఘా ఉంచారు. బోరు బావుల వద్ద కేబుల్ వైర్లను కట్ చేస్తున్న సమయంలో గ్రామస్తులు గమనించి, అతన్ని చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు. దొంగను పట్టుకున్న వెంటనే గ్రామస్తులు స్థానిక పోలీసులకు సమాచారం అందించి, అతన్ని పోలీసులకు అప్పగించారు. గత కొన్ని నెలలుగా వైర్లు పోతుండటంతో వ్యవసాయం చేయడం భారంగా మారింది. పెట్టుబడి నష్టపోవడమే కాకుండా ఎప్పుడు ఏ బావి వద్ద వైర్లు పోతాయోనని భయపడేవాళ్ళం. ఇప్పుడు దొంగ పట్టుబడటంతో మాకు పెద్ద ఉపశమనం లభించింది. ఇకపై ఇలాంటి సంఘటనలు జరగవని ఆశిస్తున్నాం అని గ్రామ రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. ?ఈ దొంగతనం వెనుక ఇంకా ఎవరి హస్తమైనా ఉందా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. దొంగ పట్టుబడటంతో చుట్టుపక్కల గ్రామాల్లోని రైతులు కూడా ఊపిరి పీల్చుకున్నారు.

## అదిష్టానం మేరకు మహానాడును విజయవంతం చేద్దాం

- శింగనమల నియోజకవర్గ పరిశీలకులు ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి



**డోన్ -సూర్య వాస్తవం :**నూతనంగా శింగనమల నియోజకవర్గ పరిశీలకులుగా ఏపీ సీడ్స్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి సోమవారం

"అనంతపురం తెలుగుదేశంపార్టీ పార్లమెంట్ కార్యాలయం"లో మహానాడు-2026 నిర్వహణపై"శింగనమల నియోజకవర్గం"కు సంబంధించిన క్లస్టర్, ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా శింగనమల నియోజకవర్గ పరిశీలకులు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి తెలుగుదేశంపార్టీ అనంతపురం పార్లమెంట్ అధ్యక్షుడు పూల నాగరాజు, హాజరయ్యారు. ఈ సమావేశంలో శింగనమల నియోజకవర్గ పరిశీలకులు ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి మాట్లా డుతూ... మహానాడు-2026 27,28 తేదీలలో.. అధిష్టానం సూచించిన విధంగా క్లస్టర్‌ల వారిగా వర్చువల్ పద్ధతిలో స్క్రీన్ లను ఏర్పాటు చేసి (టూ వే కమ్యూనికేషన్ ఆడియో ఒ వీడియో కాప్చర్ కార్డు ) సదుపాయం ఉండేల కార్యకర్తలను సమీకరణం చేయాలని ఈ సమావేశంలో నాయకులు తెలియజేశారు.

## మైదుకూరు దళితులకు ఇళ్ల పట్టాలిచ్చి ఆదుకోవాలి

- ఎస్సీ సంక్షేమ సంఘం డిమాండ్



**కడప -సూర్య వాస్తవం :** వైఎస్ఆర్ కడప జిల్లా మైదుకూరు పుర పాలక సంఘం పరిధిలోని సాయినాథపురం 'కొత్త కొట్టాలు'లో గత నాలుగు దశాబ్దాలుగా నివాసముంటున్న నిరుపేద దళిత కుటుంబాలకు తక్షణమే ఇళ్ల పట్టాలు మంజూరు చేసి, వారిపై జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని ఎస్సీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు విలియమ్ కలమలమిట్ట డిమాండ్ చేశారు.

సోమవారం కడపలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ (జేసీ) శ్రీమతి నిధి మీనన్ ని కలిసి కొత్త కొట్టాలు గ్రామస్తుల సమస్యలపై ఆయన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విలియమ్ కలమలమిట్ట మాట్లాడుతూ సర్వే నంబర్ 108 లో అన్ని వర్గాల వారికి ప్రభుత్వ ఇంటి స్థలాలను మంజూరు చేసిన అధికారులు, కేవలం దళితులు అనే వివక్షతో ఈ 40 ఏళ్లుగా ఇక్కడే బతుకుతున్న ఎస్సీ కుటుంబాలకు స్థలాలు ఇవ్వకపోవడం నిజంగా బాధాకరమన్నారు. 2024 వ సంవత్సరంలో మార్చి నెలలో కొందరు దుండగులు వీరి ఇళ్లకు నిప్పు పెట్టి సర్వస్వాన్ని బూడిద చేయగా, ఆ ఘోర కలియుగం నుండి తేరుకుని బాధితులు ఇళ్లను పునర్నిర్మించుకుంటున్న తరుణంలో కొందరు స్థానిక నాయకులు, స్వార్థపరులైన అధికారులు చేతులు కలిపి దళితులపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పేదలు కట్టుకుంటున్న బేస్ మెంట్లు, గోడలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా ఆ స్థలాన్నే నమ్ముకుని బతుకుతున్న ఈ నిరుపేదలకు మానవతా దృక్పథంతో రక్షణ కల్పించాలని, వారు నివసిస్తున్న చోటనే పూర్తి నివాస హక్కులు కల్పిస్తూ ప్రభుత్వ ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని, ఈ సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపాలని జేసీని సాదరంగా అక్కడి ప్రజల సమస్యలను వివరించారు.

## వైసీపీ నేతల అబద్ధాలరాజకీయాలు ఇక చెల్లవు!

- ప్రజల డబ్బులు దోచుకుని ఇప్పుడు నీతులు చెబుతున్నారా..?

- అసంపూర్తి ఇళ్లపై సమాధానం చెప్పాలి టీడీపీ ఫైర్



**వేముల - సూర్య వాస్తవం :** వేముల మండలంలో వైసీపీ నాయకుల విమర్శలకు టీడీపీ నేతలుమాజీ చైర్మన్ సత్యమారెడ్డి ఘాటుగా కౌంటర్ ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కృపానగర్ జగనన్న లేఅవుట్‌లో కాంట్రాక్టర్ రాఘవరెడ్డి 41 ఇళ్ల నిర్మాణం పేరుతో లబ్ధిదారుల నుంచి ఒక్కింటికి ?35,000 చొప్పున వసూలు చేసి కూడా ఇళ్లు పూర్తి చేయకుండా వదిలేశారని కాంట్రాక్టర్ రాఘవరెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు.ప్రభుత్వం నుంచి 59,87,795 లక్షల రూపాయలు తీసుకున్నారు..లబ్ధిదారుల నుంచి 35000 చొప్పున 14,70,000/-డబ్బులు కూడా తీసుకున్నారు..కానీ ఒక్క ఇల్లు కూడా పూర్తిగా ఇవ్వలేదు.."ప్రజల కష్టార్జిత డబ్బులు ఎక్కడికి పోయాయి..?" అని ప్రశ్నించారు.ఇళ్లు పూర్తి చేయాలి.. లేకపోతే లబ్ధిదారుల నుంచి తీసుకున్న ప్రతి రూపాయి తిరిగి ఇవ్వాలి" అంటూ హెచ్చరించారు.పార్థసారథి రెడ్డి వాస్తవాలు మాట్లాడితే భయపడుతున్నారా.? వ్యక్తిగత విమర్శలు చేసి ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం ఆపాలి" అన్నారు.జడ్పిటిసి బయపరెడ్డి వాస్తవాలు చూడుపులివెందుల ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకొచ్చింది టీడీపీ ప్రభుత్వమేనని స్పష్టంచేశారు.రైతులకు నీళ్లు అందించేందుకు కాలువల పూడికతీత,పంప్ హౌస్ మరమ్మతులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అనంతరం టీడీపీ నేతలు హనుమంతరెడ్డి, ఓబుల్ రెడ్డి యాదవ్ మాట్లాడుతూ.ప్రజలను మోసం చేసి ఇప్పుడు పెద్ద పెద్ద మాటలు మాట్లాడటం వైసీపీ నేతలకు అలవాటైపోయింది" అన్నారు.టీడీపీ కార్యకర్తలు బెదిరింపులకు భయపడరు.. ప్రజల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం" అని హెచ్చరించారు.అనంతరం కృపానగర్ లేఅవుట్‌ను పరిశీలించిన టీడీపీ నాయకులకు పలువురు లబ్ధిదారులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.డబ్బులు తీసుకుని ఇళ్లు మధ్యలో వదిలేశారు.. అడిగితేచేతులెత్తేశారు" అంటూ బాధితులు వాపోయారు. ఈ కార్యక్రమంలో వేముల మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరమేశ్వరునికి విశేష పూజలు



**పులివెందుల -సూర్య వాస్తవం :**పులివెందుల పట్టణ లోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురా తనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమ వారాన్ని పురస్క రించుకొని శ్రీ మిట్టమ ల్లేశ్వరుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారు జామున నుం డి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచా మృత అ భిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం, లింగాష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ శివాలయం లో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనంగా నిర్వహించడం జరుగుతోందని అన్నారు. సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎండొ మెంట్ సిబ్బంది ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ బడులు

- ఎంఈఓ శంకరయ్య - ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను ఒప్పించి.. మెప్పించి.. అప్పటికప్పుడే 4 గురు విద్యార్థుల అడ్మిషన్లు ఖరారు.
- ప్రభుత్వ పాఠశాలల్లో లభించే విద్యా ప్రయోజనాలను, మౌలిక వసతులను వివరించిన విద్యాశాఖ అధికారుల కమిటీ
- జిల్లా కలెక్టర్, డీఈఓ మార్గదర్శకాలతో నియోజకవర్గవ్యాప్తంగా జోరుగా సాగుతున్న 'ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ 2026-27



అప్పటికప్పుడే 4 అడ్మిషన్లు

**పెళ్ళాకూరు - సూర్య వాస్తవం :ం** రాబోయే 2026-27 నూతన విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును వంద శాతం పెంచడమే లక్ష్యంగా విద్యాశాఖ ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది జిల్లా కలెక్టర్ మార్గదర్శకాలతో, జిల్లా విద్యాశాఖాధికారి స్ఫూర్తితో మండల షెడ్యూల్ ప్రకారం సోమవారం బంగారం పేట మరియు మోదుగులపాలెం ప్రాంతాలలో 'ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్' (బడిబాట) కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి-2 ఎం. శంకరయ్య నేతృత్వంలో ఉపాధ్యాయులు, విద్యా శ్రేయోభిలాషుల బృందం గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించింది

ఈ బడిబాట ప్రచారంలో భాగంగా ఒకటో తరగతి చేరే వయస్సు ఉన్న బడిఈడు పిల్లలను, అలాగే ప్రస్తుతం ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతూ ఆర్థిక భారం మోస్తున్న విద్యార్థులను అధికారులు ప్రత్యేకంగా గుర్తించారు నేరుగా వారి ఇళ్లకు వెళ్లి, తల్లిదండ్రులతో సానుకూల వాతావరణంలో మాట్లాడి, వారిని ఒప్పించి మెప్పించారు దాంతో నలుగురు విద్యార్థులను తక్షణమే ప్రభుత్వ పాఠశాలలో చేర్పించుకుంటూ స్పాట్ అడ్మిషన్లు పూర్తి చేశారు అదేవిధంగా, బంగారం పేటలో గుర్తించిన మరో ఎనిమిది మంది విద్యార్థుల తల్లిదండ్రులతో కౌన్సిలింగ్ నిర్వహించి, రాబోయే రోజుల్లో వారిని కచ్చితంగా ప్రభుత్వ బడిలోనే చేర్పించేలా విద్యాశాఖ అధికారులు పక్కా చర్యలు తీసుకున్నారు.

**ప్రభుత్వ బడుల్లోనే కార్పొరేట్ స్థాయి వసతులు:** ఈ సందర్భంగా ఎంఈఓ ఎం. శంకరయ్య మాట్లాడుతూ.. నేడు ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ సంస్థలకు దీటుగా ఆధునిక వసతులతో డిజిటల్ విద్యను అందిస్తున్నాయని తల్లిదండ్రులకు వివరించారు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, జగనన్న గోరుముద్ద (మధ్యాహ్న భోజనం) వంటి ప్రభుత్వ విద్యా పథకాలను, నిర్మాణాత్మకమైన ప్రయోజనాలను వారు వివరించారు. ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల భారం మోయలేక ఇబ్బంది పడే కన్నా, అనుభవజ్ఞులైన ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలని కోరారు. ఈ విజయవంతమైన ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లో ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి శ్రీలక్ష్మి, చెంబెడు ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, హెచ్‌ఎం శ్రీధర్, సీఎంఆర్టీ ధర్మయ్య, స్థానిక విద్యా శ్రేయోభిలాషులు మరియు గ్రామ పెద్దలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు .

# బీటెక్ రవి - నోరు అదుపులో పెట్టుకో...

- పద్ధతి మార్చుకోకపోతే ఊరుకునేది లేదు
- మా అధినేత నాయకుడు జగన్మోహన్ రెడ్డిని మాట్లాడే అర్హత నీకు లేదు
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ ఏజెంట్ల సమావేశం
- బీటెక్ రవిపై ఎంపీ అవినాష్ రెడ్డి ఆగ్రహం



**పులివెందుల - సూర్య వాస్తవం :** తెలుగుదేశం పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవిపై కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం జగన్ క్యాంప్ ఆడిటోరియంలో పులివెందుల నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ ఏజెంట్ల సమావేశం జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి వైయస్ మనోహర్ రెడ్డి వైఎస్ మధుసూదన్ రెడ్డి వైసీపీ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డిమాట్లాడుతూ బీటెక్ రవి తన నోటిని అదుపులో పెట్టుకుని మాట్లాడాలని పద్ధతి మార్చుకోకపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఉద్దేశించి గౌరవం లేకుండా ఏకవచనంతో మాట్లాడటం సరి కాదన్నారు. గతంలో వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్న సమయంలో బీటెక్ రవి తన ఎమ్మెల్సీ పదవిని అమ్ముకోవడానికి సిద్ధపడ్డారని అవినాష్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు.?నువ్వు ఎమ్మెల్సీగా ఉన్నప్పుడే ఢిల్లీకి వెళ్లి విజయసాయి రెడ్డి ని కలిసి తన ఎమ్మెల్సీ పదవిని రూ.12 కోట్ల రూపాయలకు అమ్ముకోవడానికి సిద్ధంగా ఉన్నానని మీ పార్టీలో చేర్చుకుంటారా అని అడిగావు,కానీ అలాంటి నీచమైన రాజకీయాలను జగన్ ఎప్పుడూ ప్రోత్సహించరు కాబట్టే నిన్ను తిరస్కరించారు.ఒకవేళ చేర్చుకోకపోతే రాజీనామా చేసి బీజేపీలోకి వెళ్తానని కూడా చెప్పావు అని అవినాష్ రెడ్డి గుర్తు చేశారు.మండలి రాజీనామాలపై కూడా ఆయన స్పందిస్తూ ప్రస్తుతం వైఎస్ఆర్సిపికి చెందిన సుమారు 20 మంది ఎమ్మెల్సీతో కోట్ల రూపాయలు ఆశ చూపి రాజీనామాలు చేయించారని కానీ అక్కడ మండలి చైర్మన్ మంచివాడు కావడం వల్ల ఆ రాజీనామాలను ఆమోదించలేదన్నారు.గతంలో పదవిని అమ్ముకునే స్థాయి నుంచి ఈరోజు కోట్లు పెట్టి పదవులు కొనుక్కునే స్థాయికి బీటెక్ రవి వచ్చారంటే బీటెక్ రవి పులివెందులకు ఏ స్థాయిలో కన్నం వేశారో,ఇసుక దొంగతనాలు చేసి ఎలా బతికారో ప్రజలంతా అర్థం చేసుకోవాలని వైఎస్ అవినాష్ రెడ్డి దుయ్యబట్టారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సొమ్మును విచ్చలవిడిగా దోపిడీ చేసిన చరిత్ర బీటెక్ రవిదని ఆయన విమర్శించారు. చక్రాయపేట, వేముల మండలాల నుంచి బెంగళూరుకు ప్రతిరోజూ వందలాది టిప్పర్ల ద్వారా ఇల్లీగల్‌గా దోపిడీ సాగించారని, ఆ ప్రాంత ప్రజలందరికీ ఈ విషయం స్పష్టంగా తెలుసని అన్నారు. అలాంటి వ్యక్తి ఈరోజు నీతులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైఎస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులు ఎవరూ ఇలాంటి విమర్శలకు అధైర్యపడాల్సిన అవసరం లేదని అవినాష్ రెడ్డి పిలుపునిచ్చారు.ఎదుటివారు ఎంతగా అవమానించినా,బాధ పెట్టిన మన సమయం తప్పకుండా వస్తుందని పేర్కొన్నారు.?ఆ సమయం వచ్చినప్పుడు కక్షసాధింపు చర్యలకు పోకుండా ప్రజలకు మరింత మంచి చేసి మన కసిని నిరూపించు కుందా మన్నారు. రాబోయే రోజుల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చి,పులివెందుల ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో , మున్సిపల్ ఇంచార్జీ చవ్వ దుష్యంత్ రెడ్డి ,మధు సుధన్ రెడ్డి,వజ్రా భాస్కర్ రెడ్డి,జోనల్ ఇంచార్జీ భరత్ రెడ్డి,జిల్లా అబ్జర్వర్ కొండూరు అజయ్ రెడ్డి,తాలూకా అబ్జర్వర్ కల్లూరు నాగేంద్ర రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మరియు అన్ని మండలాల నాయకులు,కార్యకర్తలు బుత్ లెవెల్ ఏజెంట్లు తదితరులు

# వర్చువల్ మహానాడు విజయవంతం చేద్దాం

- గుత్తి తెలుగుదేశం పార్టీ నాయకులు



**గుత్తి -సూర్య వాస్తవం :** గుత్తి పట్టణం అనంతపురం రోడ్ లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం సూచనలతో వారి తనయుడు గుత్తి మరియు పామిడి ఇంచార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశా లతో వర్చువల్ మహానాడు విజయవంతం చేస్తామని ఈ రోజు గుత్తి పట్టణం తెలుగుదే శం పార్టీ కార్యాలయం నందు క్లస్టర్స్ 8,9,10 క్లస్టర్ కో క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్, కో యూని ట్ ఇంచార్జ్, బూత్ ఇంచార్జ్, కో బూత్ ఇంచార్జ్ లతో వ ర్చువల్ మహానాడు గురించి చర్చించడం జరిగినది.ఈ వర్చువల్ మహానాడులో పాల్గొని విజయవంతం చేద్దాం అలా గే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ మహానాడులో ప్రవే శపెట్టే తీర్మానాలను మనం అ నుసరించి ముందుకు వెళ్దామని తెలియజేయడం జరిగినది ఈ వర్చువల్ మహానాడులో గ్రామస్థాయి నాయకుడి నుం చి రాష్ట్ర స్థాయి నాయకులు వరకు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేస్తామని తెలి యజేశారు.ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కల చెరువు ప్రతాప్,పట్ట ణం అధ్యక్షులు ఎం కె చౌదరి, పట్టణ ప్రధాన కార్యదర్శి మా రుతి ప్రసాద్,శ్రీపురం మాజీ స ర్పంచ్ లింగమయ్య యాదవ్, గుత్తి యువనాయకుడు చెరు కూరి లక్ష్మణ్ చౌదరి,సీనియర్ నాయకులు హెచ్‌ఎం నభి ర సూల్,లాయర్ సోము,గుత్తి ఆర్ఎస్ అబ్దుల్లా,మహిళా అ ధ్యక్షురాలు సునీత మరియు ఈ కార్యక్రమంలో తెలుగుదే శం పార్టీ నాయకులు కార్యకర్త లు అనుబంధ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## అన్నమయ్య జిల్లా నూతన అధ్యక్షుడిగా తాసిల్దార్ నరసింహ కుమార్



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసో సియేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన రాయచోటి తాసిల్దార్ నరసింహ కుమార్. ఉద్యోగుల సంక్షేమం ప్రజలకు పారదర్శక సేవలు అందిం చడంలో నిరంతరం శ్రమిస్తూ మరింత ఆదర్శ వంతంగా నిలుస్తానన్నారు. తనకప్ప గించినటువంటి ఈ బాధ్యతలను విజయ వంతంగా నిర్వహిస్తూ మరింత ముందుకు వెళ్తానని ఆయన అన్నారు.

# మట్కా నిర్వహిస్తున్న 5 గురుని అరెస్టు పోలీసులు



**గుత్తి -సూర్య వాస్తవం :** గుత్తి పట్టణం,చుట్టు పక్కల ప్రాంతాలలో ప్రజల వద్ద నుండి ఒక రూపాయికి 80 రూపాయలు ఇస్తానని చెప్పి మట్కా నంబర్లు వ్రాయించు కొని డబ్బులు వసూలు చేసి మట్కా నిర్వహిస్తున్న గుత్తి టౌన్, హరిజనవాడకు చెందిన 5 మంది వ్యక్తులను సీఐ రామారావు,గుత్తి పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, కె.సురేష్,డి.అమీర్ ఖాన్ ,వారి సిబ్బంది కలసి గుత్తి టౌన్, హరి జనవాడ నందు గల మాతంగి మస్తాన్ ఇంటివద్ద పట్టుకొని అరెస్టు చేసి వారి వద్ద నుండి 30,000 రూపాయల నగదు,మట్కా చీటీలు స్వాధీన పరచుకొని కేసు నమోదు చేయ డమైనది.నిందితుడి వివరాలు 1. మాతంగి మస్తాన్, వయస్సు 40 సం.లు,తండ్రి లేట్ యల్లప్ప, హరిజ న స్ట్రీట్,ఎస్సి కాలనీ, గుత్తి టౌన్,2. మా తంగి యల్లప్ప,వయస్సు 35 సం.లు,తండ్రి లేట్ యల్లప్ప, హరిజ న స్ట్రీట్,ఎస్సీ కాలనీ, గుత్తి టౌన్.3. మాతంగి రాము,వయస్సు 34 సం.లు, తండ్రి లేట్ యల్లప్ప,హరిజన స్ట్రీట్,ఎస్సీ కాలనీ, గుత్తి టౌన్.4.మాతంగి లక్ష్మన్న, వయస్సు 32 సం.లు, తండ్రి లేట్ యల్లప్ప,హరిజన స్ట్రీట్, ఎస్సీ కాలనీ,గుత్తి టౌన్.5.మాతంగి రంగమ్మ,వయస్సు 75 సం.లు,భర్త లేట్ యల్లప్ప,హరిజన స్ట్రీట్, ఎస్సీ కాలనీ,గుత్తి టౌన్.ఈ 5మంది ని అరెస్టు చేసినారు.

## బక్రీద్ పండుగ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలంతా సహకరించాలి
- తొండూరు పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశంలి
- పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్



**తొండూరు -సూర్య వాస్తవం:**కడప జిల్లా ఎస్పీ నతికేతన్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు సోమవారం తొండూరు పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పులివెందుల రూరల్ సీఐ శాంతిలాల్,డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణారెడ్డి ఎస్సై ఘణ మద్దిలేటి పాల్గొన్నారు. రాబోయే బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకుని శాంతి కమిటీ సభ్యులకు పై అధికారుల ఆదేశాలను వివరించారు. ఆ ప్రాంతంలో మత సామరస్యాన్ని,శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని సభ్యులను కోరారు. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని,ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వవద్దని సూచి ంచారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలంతా సహకరించాలని, అనుమానిత వ్యక్తుల సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని డీఎస్పీ మురళీ నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ముస్లింలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పి హెచ్ సి ల్యాబొరేటరీ తనిఖీ

- సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



**సింహాద్రిపురం- సూర్య వాస్తవం:**సింహాద్రిపురం మండల పరిధిలోని కోవరంగుట్టపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పి హెచ్ సి) సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య తనిఖీ చేశారు. ఈ నెలలో మలేరియా, డెంగ్యూ కేసులు ఏమైనా నమోదయ్యాయా అని ల్యాబ్ టెక్నీషియన్ శ్రావణిని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...త్వరితగతిన **నిర్ధారణ పరీక్షలు:** వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అలసత్వం వహించకూడదని సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే రక్త పరీక్షలు నిర్వహించి, మలేరియా లేదా డెంగ్యూ ఉందో లేదో త్వరితగతిన నిర్ధారించాలని తెలిపారు..రిపోర్టుల సేకరణ: పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో ఎవరికైనా డెంగ్యూ, మలేరియా లక్షణాలు కనిపిస్తే వెంటనే ఉన్నతాధికారులకు నివేదికలు పంపాలని స్పష్టం చేశారు.

**ల్యాబ్ నిర్వహణ:** ల్యాబొరేటరీలో పరీక్షలకు సంబంధించిన కెమికల్స్, కిట్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని, స్టాక్ నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని ల్యాబ్ టెక్నీషియన్‌కు సూచించారు.ప్రజల్లో అవగాహన: దోమల నివారణకు, పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు ప్రాధాన్యత ఇచ్చేలా హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తల ద్వారా గ్రామాల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకునేలా ప్రజలను చైతన్యపరచాలని సిద్దయ్య పిలుపునిచ్చారు.

## రైతులకు విద్యుత్ వేళలు మార్పు చేయాలి

**వేంపల్లె- సూర్య వాస్తవం :** రైతులకు ఇబ్బందులను తొలగించేందుకు విద్యుత్ సరఫరా వేళలను మార్చాలని ఇడుపులపాయి, అలిరెడ్డిపల్లె, కుమ్మరాంపల్లె, తూపల్లె గ్రామాలకు చెందిన రైతులు కోరారు. సోమవారం విద్యుత్ ఎఇ బాల దస్తగిరిని మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకటనారాయణ రెడ్డి, ఇడుపులపాయి మాజీ ఉప సర్పంచ్ శంకరయ్య, గంగధర్, మాజీ సర్పంచ్ బడ్డెన్నలు కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం అలిరెడ్డిపల్లె, కుమ్మరాంపల్లె, తూపల్లె, ఇడుపులపాయి ప్రాంతాల్లో వరి నారు పనులు జరుగుతున్నాయాని కాబట్టి విద్యుత్ సరఫరాను రైతులకు ఉండే విధంగా సరఫరా చేయాలని కోరారు. ప్రస్తుతం రైతులకు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా అవుతున్నదని దీంతో వరి పైరు వేస్తే రైతులకు ఇబ్బందిగా మారిందని ఎఇ దృష్టికి తెచ్చారు. కాబట్టి రైతుల ఇబ్బందులు తొలగించేందుకు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా చేస్తే ఇబ్బందులు తొలిగి పోతాయాని తెలిపారు కాబట్టి రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ సరఫరా వేళలను మార్చాలని కోరారు. చక్రాయపేట మండలంలో కూడ వరి పంట సాగు చేసే రైతులకు విద్యుత్ సరఫరాలో వేళాలు మార్చాలని తెలిపారు. దీంతో విద్యుత్ ఎఇ కూడ స్పదించి రైతులకు ఇబ్బందులు లేకుండా చేసేందుకు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.



# రైతుల ఆత్మహత్యలు బాధాకరం

**- చంద్రబాబు ప్రభుత్వానికి ఇప్పటికైనా కనువిప్పు కలగాలి**
**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**




**వేంపల్లె - సూర్య వాస్తవం :** పులివెందుల మండలం, ఎర్రబల్లి కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు బాలకృష్ణ మూర్తి,మైలవరం మండలం తొర్రివేముల గ్రామానికి చెందిన రైతు ఆవుల చిన్న వెంకటరామిరెడ్డి ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధాకరమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. సోమవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ పులివెందుల మండలం ఎర్రబల్లి కొత్తపల్లి గ్రామానికి చెందిన 42 సంవత్సరాల బాలకృష్ణమూర్తి అనే రైతు అరటి పంట వేసి నష్టపోయి అప్పుల బాధతో గడ్డి మందు త్రాగి శనివారం పొలంలోనే ఆత్మహత్య చేసుకున్నాడని, ఇది చాలా బాధాకరమని తులసి రెడ్డి అన్నారు. అదేవిధంగా మైలవరం మండలం తొర్రివేముల గ్రామానికి చెందిన ఆవుల చిన్న వెంకటరామిరెడ్డి అనే 52 సంవత్సరాలు రైతు అప్పుల బాధ కాలలేక ఆదివారం జమ్మలమడుగులో పురుగుమందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడని తులసి రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఈ సంఘటనలతో నైనా చంద్రబాబు ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదని,పంట పండించడం ఒక ఎత్తు,మార్కెటింగ్ చేసుకోవడం మరో ఎత్తు అన్నట్లుగా వ్యవసాయం తయారైంది.పంట కొనేవారు లేరు, అడిగేవారు లేరు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు తెరవడం లేదు.గిట్టుబాటు ధర కల్పించడం లేదు. రోమ్ నగరం తగలబడి పోతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయిస్తూ కూర్చున్నట్లు కూటమి ప్రభుత్వం ఉలుకు పలుకు లేకుండా ఉంది. మొక్కజొన్న, జొన్న, ఉల్లి, టమోటో,బుడ్డ శనిగ, అరటి, చీనీ, మిర్చి, పొగాకు, పసుపు,మామిడి ఇలా ఏ పంటకు గిట్టుబాటుదారు లభించడం లేదు.వ్యవసాయం గిట్టుబాటుగాక రైతులు అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వ్యవసాయము దండుగ అనే వాతావరణం వచ్చింది. పంటల బీమా పథకం అమలు కావడం లేదు . సకాలంలో ఇన్పుట్ సబ్సిడీ అందడం లేదు. సున్నా వడ్డీ పథకానికి సున్నం పెట్టడం జరిగింది. పావలా వడ్డీ పథకానికి పాడె కట్టడం జరిగింది.డ్రిప్ ఇరిగేషన్ అంతంత మాత్రమే.మాటల్లో తప్ప చేతుల్లో ప్రభుత్వం రైతును ఆదుకోవడం లేదు.అటు ప్రకృతి వైపరీత్యాలు, ఇటు ప్రభుత్వ వైఫల్యాలతో రైతులు కొట్టు మిట్టాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాసుకుంటూ రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం కాలం వెలిబుచ్చుతూ ఉంది. రైతు లేనిదే రాజ్యం లేదు. రైతు ఏడ్చిన రాజ్యం --ఎద్దు ఈడ్చని సేద్యం బాగుపడవు. ఇప్పటికైనా చంద్రబాబు ప్రభుత్వం వ్యవసాయ, పండ్ల తోటలు, సాగునీటి,మార్కెటింగ్ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి వ్యవసాయం గిట్టుబాటు అయ్యే విధంగా చూడాలని, రైతుల ఆత్మహత్యలు నివారించాలని,అప్పుల బారి నుండి రైతులను కాపాడాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. 2008లో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణమాఫీ ప్రకటించి రైతులను రుణ విముక్తులను చేయడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు తర్వాత ఏ ప్రభుత్వం కూడా రైతు రుణమాఫీ చేయలేదు.కనీసం ఇప్పుడైనా రైతు రుణమాఫీ పథకాన్ని ప్రకటించి రైతులను రుణ విముక్తులను చేయాలని తులసి రెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్ గౌడ్, ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు మల్లెం విజయ్ భాస్కర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న,తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,బండారు వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.



# బాధితుల నమ్మకాన్ని నిలబెట్టడమే పోలీసుల బాధ్యత ...'

**- పీజీఆర్ఎస్‌లో 140 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ**



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :**బాధితుల సమస్యలను చట్టపరిధిలో, అత్యంత వేగంగా పరిష్కరించి వారికి న్యాయం చేయడమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ పి. జగదీష్ స్పష్టం చేశారు. సోమవారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన 'పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి బాధితులు తరలివచ్చారు. ఎస్పీ గారు స్వయంగా ప్రతి ఒక్క అర్జీదారుడి సమస్యను ఓపికగా విని, వారి నుండి లిమొత్తం 140 వినతులను స్వీకరించారు.

**స్పాట్‌లోనే జూమ్ కాన్ఫరెన్స్.. సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు**

కేవలం అర్జీలు తీసుకోవడమే కాకుండా, సమస్య తీవ్రతను బట్టి ఎస్పీ గారు తక్షణమే స్పందించారు. అక్కడికక్కడే ఫోన్ ద్వారా మరియు 'జూమ్' కాన్ఫరెన్స్ ద్వారా క్షేత్రస్థాయి పోలీస్ అధికారులతో మాట్లాడారు. బాధితుల ఫిర్యాదులపై తక్షణమే చట్టప్రకారం విచారణ జరిపి, నిర్ణీత గడువులోగా సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఆయా స్టేషన్ల అధికారులను ఆదేశించారు.?వచ్చిన ప్రతి పిటిషనర్‌కు న్యాయం జరిగేలా చూడటం పోలీసుల ప్రాథమిక బాధ్యత అని ఈ సందర్భంగా ఎస్పీ గారు పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో క్షేత్రస్థాయి అధికారులు మరింత జవాబుదారీతనంతో వ్యవహరించాలని, బాధితులను ఇబ్బందులకు గురిచేయకుండా నిర్ణీత సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. పోలీసుల స్పందన,బాధ్యతాయుతమైన తీరు పట్ల అర్జీదారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు

**ఐదు గురు జూదరులు అరెస్ట్**



**గాండ్లపెంట -సూర్య వాస్తవం:** మండలంలోని మల మీదపల్లి పంచాయతీ చామచెను బైలుగ్రామంలోని అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందినది. ఈ సమాచారం మేరకు పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించగా ఐదు గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 3140 నగదును స్వాధీనం చేసుకొని. వీరిపై ఎస్సై సుమతి కేసు నమోదు చేయడం జరిగింది.

# మహానాడు సభకు తరలి రండి

**గాండ్లపెంట -సూర్య వాస్తవం:** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఛాంబర్‌లో మండల కన్వీనర్ గొడ్డు వెలగల ప్రసాద్, ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల 27, 28 తేదీలలో మండల కేంద్రంలోని ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్‌లో మహానాడు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీరామాపురం ఆలయంలో నిర్జల ఏకాదశి

**- నేడు ఉత్తర ద్వార దర్శనం**



**కడప- సూర్య వాస్తవం :** వైఎస్సార్ కడప జిల్లా కమలాపురం మండలంలోని శ్రీరామాపురం మహా పుణ్యక్షేత్రంలో మంగళవారం ప్రజల ఏకాదశి ఎ సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం నిర్వహి ంచనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి, శ్రీవల్లి దేవసేన సమేత ద్వికందర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వాముల ఉత్తర ద్వార దర్శనం భక్తులకు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.( పతినెలా ఏకాదశి రోజున ఉత్తర ద్వారం తెరవడం ఈ ఆలయ ప్రత్యేకత. సాయంత్రం 5:30 గంటలకు గరుడసేవ, అనంతరం మహా మంగళహారతి, తీర్థ ప్రసాద కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఉత్తర ద్వార దర్శనంతో భక్తులకు సకల శుభాలు కలుగుతాయని వేద పండితులు పేర్కొన్నారు.నిర్జల ఏకాదశి సందర్భంగా కూడా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. నిర్జల ఏకాదశి వ్రతాన్ని ఆచరించే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# బక్రీద్ సందర్భంగా గోవధ నిషేధం

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**
**- సిఐ ఎస్.కె చాంద్ భాషా హెచ్చరిక**



**చెన్నూరు-సూర్య వాస్తవం:** బక్రీద్ పండుగను శాంతియుతంగా, సామరస్య వాతావరణంలో నిర్వహించాలని తహసీల్దార్ విజయకుమారి పిలుపునిచ్చారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలు, నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

బక్రీద్ సందర్భంగా గోవులను వధించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేసిన ఆమె, గోవధకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అనుమతి లేని ప్రదేశాల్లో జంతువుల వధ, మాంసం విక్రయాలు నిర్వహించినా చర్యలు తప్పవని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తారని పేర్కొన్నారు.ప్రజలు ఎలాంటి వదంతులు, అపోహలకు లోనుకాకుండా పరస్పర గౌరవ భావనతో పండుగను జరుపుకోవాలని ఆమె కోరారు. అన్ని వర్గాల ప్రజలు సామాజిక సామరస్యాన్ని కాపాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సీఐ చాంద్ భాషా మాట్లాడుతూ, సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు, తప్పుడు ప్రచారాలు, వదంతులు వ్యాప్తి చేయవద్దని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే ప్రయత్నాలు చేసినా, సామాజిక ఉద్రిక్తతలకు కారణమైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సమావేశంలో మత పెద్దలు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ బక్రీద్ పండుగను సోదరభావంతో, సామరస్య వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మత సామరస్యాన్ని కాపాడుతూ పరస్పర గౌరవంతో ముందుకు సాగాలని సూచించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, ఎంఈఓ గంగిరెడ్డి, కల్లూరి విజయభాస్కర్ రెడ్డి, జి.ఎన్. భాస్కర్ రెడ్డి, షబ్బీర్, ఆకుల ప్రసాద్ బాబు, హస్రత్, సుభాని, మంజూర్, రాంబాబు, పాలకొండ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గువ్వలచెరువు ఘాట్ రోడ్డులో గ్యాస్ ట్యాంకర్ బోల్తా



**రాయచోటి-సూర్య వాస్తవం:** కడప-రాయచోటి జాతీయ రహదారి మార్గం మధ్యలో ఉన్న గువ్వల చెరువు ఘాట్ రోడ్డు లో గ్యాస్ ట్యాంకర్ బోల్తా పడడం కలకలం రేపింది.ఘాట్‌రోడ్డు లోని ఐదో మలుపు వద్ద అదుపుతప్పిన ట్యాంకర్ రోడ్డుపై బోల్తాపడగా, గ్యాస్ లీకేజీ వాసన ఆ ప్రాంతమంతాతీవ్రంగా వ్యాపించడంతో ప్రమాదానికి దూరంగా రోడ్డుపై వెళ్తున్న వాహనాలు ఎక్కడి అక్కడే ఆపేశారు. డ్రైవర్లు క్లీనర్లు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.దీంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే ట్రాఫిక్‌ను నిలిపివేశారు. ప్రమాదంలో గాయపడిన డ్రైవర్‌ను 108 వాహనంలో కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అన్నమయ్య జిల్లా పోలీసులు అప్రమత్తమై చిత్తూరు, బెంగళూరు, పీలేరు, రాయచోటి నుంచి కడప వైపు వెళ్లే వాహనాలను రాయచోటి రింగ్ రోడ్ వద్ద నిలిపివేశారు. దీంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని వాహనాలను వేంపల్లి, రాజంపేట మార్గాల మీదుగా మళ్లిస్తున్నారు.

# బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి.. పనిలో కాదు

**- దౌలాతాపురంలో అవగాహన ర్యాలీ నిర్వహించిన ఎంఈఓ గంగిరెడ్డి**

**చెన్నూరు- సూర్య వాస్తవం :** మండలంలోని దౌలాతాపురం గ్రామంలో సోమవారం "బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి.. పనిలో కాదు" అనే నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. దౌలాతాపురం మెయిన్ పాఠశాల, ఎస్టీ కాలనీ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని గ్రామంలో ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా ఎంఈఓ గంగిరెడ్డి మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ సమాజానికి మచ్చ అని, ప్రతి చిన్నారిని తప్పనిసరిగా పాఠశాలకు పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు.ర్యాలీలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# 28న 'బ్లాస్ట్ జోన్' విడుదల

**- మహిళా సాధికారతకు కమర్షియల్ అంశాలు జోడించి చేసిన గొప్ప చిత్రం 'బ్లాస్ట్ జోన్' : యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా**



యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా, ప్రీతి ముకుందన్, అభిరామి ప్రధాన పాత్రల్లో నటించిన మోస్ట్ అవేటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బ్లాస్ట్ జోన్' చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా విడుదల చేస్తోంది. సుభాష్ కె రాజ్ దర్శకత్వంలో ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించిన ఈ చిత్రానికి 'కేజీఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందించడం విశేషం. మే 28న ఈ చిత్రం థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధంగా ఉన్న నేపథ్యంలో, సోమవారం హైదరాబాద్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో చిత్ర యూనిట్ ప్రెస్ మీట్ నిర్వహించింది.

ఈ సందర్భంగా యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా మాట్లాడుతూ.. "అందరికీ హృదయకపూర్వక నమస్కారాలు. ఈ 'బ్లాస్ట్ జోన్' సినిమా నాకు ఎంతో ప్రత్యేకమైనది. సినిమా పూర్తయిన తర్వాత అవుట్ పుట్ చూసుకొని సంతృప్తి చెందే సినిమాలు కొన్ని ఉన్నాయి. అలాంటి సినిమా 'బ్లాస్ట్ జోన్'. మన తల్లిదండ్రులకో, మన వాళ్ళకో అన్యాయం జరిగితే న్యాయం కోసం మనం ఖచ్చితంగా పోరాడతాం. అయితే ఈ సమాజంలో ఎవరికి అన్యాయం జరిగినా పోరాడాలి అనే సందేశాన్ని ఈ సినిమా చెబుతుంది. ఎవరో వచ్చి మనల్ని కాపాడతారు అని ఎదురు చూడకుండా, మనల్ని మనం కాపాడుకోవడానికి ఏం చేయాలి? తల్లిదండ్రులుగా ఆడబిడ్డల్లో ధైర్యాన్ని ఎలా నింపాలి? వంటి అద్భుతమైన అంశాలు ఇందులో ఉంటాయి. నేను ఎన్నో సినిమాల్లో యాక్షన్ సన్నివేశాలు చేశాను. కానీ, ఈ సినిమాలో అభిరామి, ప్రీతి ముకుందన్ నాకంటే బాగా ఫైట్లు చేశారు. ప్రత్యేకంగా మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొంది, ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. 'బ్లాస్ట్ జోన్' సినిమాలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. రవి బస్రూర్ గారు అద్భుతమైన నేపథ్య సంగీతం అందించారు. నేపథ్య సంగీతం కోసం ఏకంగా 40-45 రోజులు కేటాయించారు. సాంకేతికంగా ప్రతి విభాగం అద్భుతంగా పని చేసింది. విజువల్స్ బాగుంటాయి. ఫైట్స్ చాలా కొత్తగా ఉంటాయి. ఈ సినిమాలో నా పాత్ర ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్టుగా మా సుభాష్ కె రాజ్ వయసులో చాలా చిన్నవాడు కానీ, గొప్పగా సినిమాను తెరకెక్కించాడు. ఇది విభిన్నమైన చిత్రం. మీ అందరికీ ఖచ్చితంగా నచ్చుతుంది. తమిళంలో అగ్ర నిర్మాణ సంస్థ ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ మా సినిమాను నిర్మించడం గర్వంగా ఉంది. అలాగే తెలుగులో ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ద్వారా నాగవంశీ గారు తెలుగు రాష్ట్రాల్లో మా సినిమాను విడుదల చేస్తుండటం సంతోషంగా ఉంది. ఇది మీకు డబ్బింగ్ సినిమాలా అనిపించదు. ప్రతి పాత్ర మీకు కనెక్ట్ అవుతుంది. ఇది మహిళా సాధికారతకు కమర్షియల్ అంశాలు జోడించి చేసిన గొప్ప చిత్రం 'బ్లాస్ట్ జోన్'. ఈ సినిమాను మీరందరూ మే 28న థియేటర్లలో చూసి ఎంజాయ్ చేయండి." అన్నారు.

దర్శకుడు సుభాష్ కె రాజ్ మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. ముందుగా నన్ను, నా కథను నమ్మి నాకు ఈ అవకాశమిచ్చిన నిర్మాత అఘోరం గారికి ధన్యవాదాలు. ఈ సినిమాలో మీరు వింటేజ్ అర్జున్ గారిని చూస్తారు. తమిళ్ లాగానే తెలుగులో కూడా అర్జున్ గారికి ఎందరో అభిమానులు ఉన్నారు. ఈ సినిమా అర్జున్ గారి అభిమానులకు ఒక ట్రీట్ లా ఉంటుంది. ప్రీతి ముకుందన్ గారు, అభిరామి గారు అద్భుతంగా నటించారు. ఈ సినిమాను నమ్మి, తెలుగులో విడుదల చేస్తున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నాగవంశీ గారికి కృతజ్ఞతలు. 'బ్లాస్ట్ జోన్' ట్రైలర్ కింద నేను కామెంట్స్ చూశాను. మీ అందరికీ ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయని అర్థమైంది. మీ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా ఈ సినిమా ఉంటుంది. 'బ్లాస్ట్ జోన్' సినిమా మీ అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది. ఇందులోని ప్రతి పాత్ర మీకు కనెక్ట్ అవుతుంది." అన్నారు.మా సినిమాకు మీడియా నుంచి లభిస్తున్న మద్దతుకు ధన్యవాదాలు. మీరందరూ మా సినిమాను చూసి ఆదరిస్తారని ఆశిస్తున్నాను." అన్నారు.

# తెరపై 'ఆట'.. విజయాల బాట..

**'ఆటనుకోకొయ్... ఆటంటే బతుకోయ్..
నీ ఆట బతకాలిరోయ్..
మాటనుకోకొయ్... గెలుపంటే వెలుగోయ్...**



గెలుపై నువ్వు వెలగాలిరోయ్... మండే గుండె నీలో లేదంటే...' అంటూ సాగే పాట జూన్ 4న విడుదలకాబోయే 'పెద్ది' సినిమాలోది. 'ఒకటే జననం, ఒకటే మరణం.. గెలుపు పొందే వరకూ అలుపు లేదు మనకు... బ్రతుకే లాంటి గెలుపూ... గెలుపు కొరకే బ్రతుకు' అంటూ సాగే పాట 'భద్రాచలం' సినిమాలోనిది. 'కొడితే కొట్టాలిరా సిక్స్ కొట్టాలి... ఆడితే ఆడాలిరా రప్పాడించాలి...పోటీ ఏదైనా గానీ గెలుపొందితీరాలి' అంటూ సాగే పాట 'ఠాగూర్' సినిమాలోనిది..... ఇలా చెప్పుకుంటూ పోతే, సినిమాల్లో అనేక ఆటల గొప్పతనాన్ని సాహిత్య ప్రక్రియల ద్వారా చక్కగా ఆవిష్కరించారు. ఇటీవల వచ్చిన 'బైకర్'లోనూ క్రీడల ప్రస్తావన కనిపించింది.

ఓడటం తెలిసినవాడే గెలవడం నేర్చుకుంటాడు. ఆటల్లో ఉంటేనే ఓటమి, గెలుపు, ఓడినా గెలిచినా సాధన కొనసాగించడం తెలుస్తాయి. మనిషిని మానసికంగా, శారీరకంగా తీర్చిదిద్దడంలో ఆటను మించింది లేదు. ఆటలో ఉండే ఉద్వేగం, ఉత్కంఠ కూడా మనిషిని బలంగా ఆకర్షిస్తాయి. క్రీడా నేపథ్య చిత్రాలు తెలుగు తెరకు కొత్త కాదు. మనందరికీ బాగా తెలిసిన క్రికెట్ మొదలుకొని, పెద్దగా పరిచయం లేని రగ్బీ వరకు పలు భిన్నమైన స్పోర్ట్స్ డ్రామాలు ప్రేక్షకులను పలకరించాయి. వాటిలో సింహభాగం విజయాలను సొంతం చేసుకున్నాయి. కానీ, ఒకే సినిమాలో పలు భిన్నమైన క్రీడలను స్పృశిస్తూ మస్తాబైన క్రీడా నేపథ్య చిత్రాలు మాత్రం అరుదనే చెప్పాలి. ఇప్పుడా లోటును 'పెద్ది'తో తీర్చబోతున్నారు కథానాయకుడు రామ్‌చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సాన. 'ఉప్పెన' విజయం తర్వాత బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న చిత్రమిది. క్రికెట్, కుస్తీ, రన్నింగ్ లాంటి ఆటలతో ముడిపడిన ఆసక్తికర కథతో ఈ చిత్రాన్ని సిద్ధం చేశారు. ఉత్తరాంధ్ర నేపథ్యంగా సాగే ఈ పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామాలో చరణ్ ఆటకూలీగా అందర్నీ ఆశ్చర్యపరచనున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రచార చిత్రాలు, అందులో చరణ్ ఆడిన క్రికెట్ షాట్లు విశేష ఆదరణ దక్కించుకున్నాయి. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామాలో రామ్‌చరణ్ క్రికెటర్‌గానూ, కుస్తీ యోధుడిగానూ కనిపిస్తారు. అచ్చం ఉత్తరాంధ్ర కళింగ యాసలో ఈ సినిమా పూర్తిగా సాగనుంది. సినిమాలో ఆట అనేది కేవలం ఆటకే పరిమితం కాదు; అది జీవితంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించడం, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం, దేశభక్తిని చాటిచెప్పడం వంటి అంశాలతో ముడిపడి సాగింది. వెండితెరపై ఆటస్థలాన్ని కూడా ప్రధానంగా చూపించిన తెలుగు సినిమాల గురించి తెలుసుకుందాం.



# ఫైనల్ కు చేరేదెవరో..?

**- నేడు బెంగళూరు ఐ గుజరాత్ మధ్య క్వాలిఫయర్-1 మ్యాచ్
- రాత్రి 7.30గంటల నుంచి**



ధర్మశాల: ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్-19 ఫైనల్ కు చేరే జట్టేదో మరి గంటల్లో తేలిపోనుంది. డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ), 2022 ఛాంపియన్ గుజరాత్ టైటన్స్ జట్ల మధ్య హిమాచల్ ప్రదేశ్ లోని ధర్మశాల వేదికగా తొలి క్వాలిఫయర్-1 మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్ కు చేరుకోనుండగా.. ఓడిన జట్టుకు మరో ఛాన్స్ దక్కనుంది. 2026 సీజన్ టాప్-2 జట్ల మధ్య తొలి క్వాలిఫయర్ మ్యాచ్ జరగనుంది. ఈ సీజన్ లో బెంగళూరు, గుజరాత్ తో పాటు సన్ రైజర్స్ జట్టు కూడా 9 విజయాలతో సహా 18 పాయింట్లతో సమంగా నిలిచినా.. మెరుగైన రన్ రేట్ తో బెంగళూరు, గుజరాత్ జట్లు టాప్-2 స్థానాల్లో నిలిచి క్వాలిఫయర్-1కు అర్హత సాధించాయి. ఇక సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు రన్ రేట్ లో వెనుకబడి 3వ స్థానానికి పరిమితమైంది. బుధవారం జరిగే ఎలిమినేటర్ మ్యాచ్ లో సన్ రైజర్స్ జట్టు రాజస్తాన్ రాయల్స్ తో తలపడనుంది. ఈ మ్యాచ్ న్యూ ఛండీగడ్ వేదికగా జరగనుంది.

టోర్నీ ప్రారంభం నుంచి డిఫెండింగ్ ఛాంపియన్ బెంగళూరు టాప్ ఫామ్ ను కొనసాగిస్తూ వచ్చింది. ఆడిన ప్రతి మ్యాచ్ లోనూ ప్రత్యర్థి జట్లకు చుక్కలు చూపిస్తూ విజయాలను నమోదు చేసుకొంది. మరోవైపు గుజరాత్ టోర్నీ ఆరంభ మ్యాచుల్లో నిరాశపరిచినా.. ఆ తర్వాత అద్భుతంగా పుంజుకొంది. ప్రారంభంలో పంజాబ్, రాజస్తాన్ చేతిలో ఓడిన గుజరాత్.. ఆ తర్వాత హ్యాట్రిక్ విజయాలను నమోదు చేసుకొన్నా.. ఆ తర్వాత వరుసగా రెండు మ్యాచుల్లో ఓడి తొలి అర్ధభాగం 7 మ్యాచ్ లు ముగిసేసరికి కేవలం 3 విజయాలు, 4 పరాజయాలతో 8వ స్థానంలో నిలిచింది. ఆ తర్వాత గుజరాత్ పుంజుకున్న అత్యద్భుతం. ఆ తర్వాత గుజరాత్ ఆడిన 5 మ్యాచుల్లోనూ గెలిచి ఏకంగా ప్లే-ఆఫ్స్ బెర్త్ కొట్టేసింది. లీగ్ దశలో ఇరుజట్లు ముఖా ముఖి తలపడగా.. ఇరుజట్లు ఒక్కో మ్యాచ్ లో గెలిచాయి. తొలి మ్యాచ్ లో ఆర్సీబీ 5 వికెట్ల తేడాతో గుజరాత్ ను చిత్తుచేయగా.. రెండో లీగ్ మ్యాచ్ లో గుజరాత్ జట్టు 4 వికెట్ల తేడాతో ఆర్సీబీని ఓడించింది. ఐపిఎల్ చరిత్రలో ముంబయి, చెన్నై జట్లదే హవా. ఇప్పటివరకు జరిగిన 18 సీజన్ లలో ఈ రెండు జట్లు ఏకంగా 10 టైటిళ్లను కైవసం చేసుకున్నాయి. ఈసారి ఆ రెండు జట్లు ప్లే-ఆఫ్స్ కు చేరడంలో విఫలమయ్యాయి. దీంతో సీజన్-19 టైటిల్ ను మరో జట్టు కైవసం చేసుకోనుంది. 2022 నుంచి ఐపిఎల్ ను 10 జట్ల కు విస్తరించిన తర్వాత ముంబయి, చెన్నై జట్ల టైటిళ్ల వేటకు కొంత గండి పడింది. ఈ నాలుగు సీజన్లలో 4 వేర్వేరు జట్లు టైటిళ్లను కైవసం చేసుకున్నాయి2022లో గుజరాత్, 2023లో చెన్నై, 2024లో కోల్ కతా, 2025లో ఆర్సీబీ జట్లు టైటిళ్లను కైవసం చేసుకున్నాయి. ఈ సీజన్ ప్లే-ఆఫ్స్ కు చేరిన 4జట్లు ఒక్కోసారి టైటిల్ ను ముద్దాడాయి. 2026 సీజన్ టైటిల్ ను ఏ జట్టు కైవసం చేసుకున్నా.. రెండోసారి టైటిల్ ను కొట్టేయడం ఖాయం.




# ఎంతో ఓర్పు ప్రదర్శించావు.. ఆటను ప్రేమిస్తూనే ఉండు

**- అర్జున్ పై సచిన్ పోస్ట్**

క్రీడలు : భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ ఐపిఎల్ 2026 సీజన్‌లో తొలి అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తరఫున చివరి లీగ్ మ్యాచ్‌లో బరిలోకి దిగిన అర్జున్, బ్యాటింగ్‌లో ఎనిమిదో స్థానంలో వచ్చి 5 బంతుల్లో 5 పరుగులు చేశారు. బౌలింగ్‌లో నాలుగు ఓవర్లు వేసి 36 పరుగులు ఇచ్చి ఒక వికెట్ తన ఖాతాలో వేసుకున్నారు. జట్టులోని ఇతర బౌలర్లతో పోలిస్తే అతడి ఎకానమీ రేట్ మెరుగ్గా ఉండటం విశేషం.

"వెల్‌డన్ అర్జున్. ఈ సీజన్‌లో నువ్వు వ్యవహరించిన తీరు పట్ల గర్వంగా ఉంది. నీ సామర్థ్యంపై నమ్మకముంది. అలాగే ఎంతో ఓర్పు ప్రదర్శించావు. చాలా కష్టపడ్డావు. తొలి అవకాశం కోసం వేచి చూశావు. క్రికెట్ కేవలం నైపుణ్యాన్ని మాత్రమే కాదు సహనాన్నీ పరీక్షిస్తుంది. నువ్వు అద్భుతంగా హ్యాండిల్ చేశావు. ఎప్పుడూ వినయంగా ఉండు. ఆటను ప్రేమిస్తూనే ఉండు. మేమంతా నిన్ను ఎప్పటికీ ప్రేమిస్తూనే ఉంటాం" అని సచిన్ పోస్టు చేశారు.

మ్యాచ్‌లో అర్జున్ తన తొలి ఓవర్‌లోనే ప్రభ్‌సిమ్రన్‌ను ఔట్ చేసే అవకాశం సృష్టించారు. షార్ట్ డెలివరీకి వచ్చిన క్యాచ్‌ను కెప్టెన్ రిషభ్ పంత్ వదిలేయడంతో వికెట్ చేజారింది. అయితే తర్వాత అదే ప్రభ్‌సిమ్రన్‌ను ఎల్బీగా అర్జున్ ఔట్ చేశారు. ఇక భారత స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా అర్జున్‌పై ప్రశంసలు కురిపించారు. "అర్జున్ ప్రతిభ గురించి కాకుండా అతడి మానసిక ధైర్యం గురించి చెప్పాలి. తండ్రి స్థాయితో పోల్చితే అతడికి అవకాశాలు తక్కువగా వచ్చాయి. అయినప్పటికీ ఎప్పుడూ వెనకడుగు వేయలేదు. ఒక ఓవర్‌లో బౌండరీలు ఇచ్చినా కూడా ధైర్యంగా తిరిగి బంతి వేయగలడు. అతడి కష్టపడే తత్వం, పోరాటమే అతడి అసలైన బలం" అని అశ్విన్ పేర్కొన్నారు.

# కనుంపల్లిలో ఎంఎస్ఎంఈ పార్క్‌కి భూమి పూజ

## - కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, శింగనమల శాసనసభ్యులు బండారు శ్రావణి శ్రీ






**కనుంపల్లి – సూర్య వాస్తవం:** సోమవారం శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం కనుంపల్లి వద్ద ఎంఎస్ఎంఈ పార్క్ కి భూమి పూజ చేసే కార్యక్రమం నిర్వహించగా, ఇందులో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, శింగనమల శాసనసభ్యులు బండారు శ్రావణి శ్రీ, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ ఈరోజు గార్లదిన్నె మండలం కనుంపల్లి వద్ద ఏపీఐఐసి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ప్రతి ఒక్క నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ పెట్టాలన్న ఉద్దేశంతో ఎంఎస్ఎంఈ పార్క్ కు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. గత నెల రోజుల సమయంలో ఎమ్మెల్యే, ఏడిసిసి బ్యాంకు చైర్మన్, ఇక్కడున్న రైతులు అందరి సహాయ సహకారాలతో సుమారు 55 ఎకరాల దాకా పరిశ్రమల శాఖకు ఇవ్వగలిగామని, ఇందులో కొంత భూమి తీసుకోవాల్సిన అవసరం ఉందని, రాబోయే నెలలోపు దీనిని ఖచ్చితంగా పరిష్కరిస్తామన్నారు. అందరు ప్రజాప్రతినిధుల సహకారంతో సిబ్బంది అంతా కలిసి పనిచేయడంతో పార్క్ ఏర్పాటు చేయగలిగామని, ఇందుకు ఎమ్మెల్యే, చైర్మన్, ఆర్డీవో అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. పరిశ్రమలు వస్తేనే ఆ ప్రాంతంలో అభివృద్ధి జరుగుతుందని, ఉద్యోగాలు రావాలంటే పారిశ్రామికీకరణ జరగాలని, ఈ ప్రాంతం చాలా లబ్ధి కలిగినదని, జాతీయ రహదారికి చాలా దగ్గర ఉందని, సుమారు ఏడు కోట్ల రూపాయలతో ఏపీఐఐసి అడ్మిన్ శాంక్షన్ ఇవ్వడం జరిగిందని, రాబోయే ఆరు నెలల్లో 20 ఎకరాల్లో లేఅవుట్లు వేసుకుని ప్లాట్లను చేసి ప్లాట్లవారిగా ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. పారిశ్రామికవేత్తలు కనుంపల్లి ఎంఎస్ఎంఈ పార్క్ ను ఉపయోగించుకోవాలని, ఇక్కడ యూనిట్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ పార్కులో రోడ్స్, డ్రైనేజీలు, విద్యుత్ సరఫరా, తదితర అన్ని సదుపాయాలు కల్పించడానికి అవకాశాలు ఉన్నాయని, పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ సందర్భంగా శింగనమల శాసనసభ్యులు బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ఈరోజు శింగనమల నియోజ కవర్గంకు శుభదినమని, ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు ఎన్నో ఏళ్ల కల అన్నారు. మంత్రి నారా లోకేష్ తన పాదయాత్రలో ఈ ప్రాంతానికి ఖచ్చితంగా పలు పరిశ్రమలు తీసుకువస్తామని ఇచ్చినటువంటి హామీని కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లకే ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నేడు పెద్ద ఎత్తున 38 ఎంఎస్ఎంఈ పార్క్‌లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందన్నారు. శింగనమల నియోజకవర్గంలో కనుంపల్లిలో దాదాపు 140 ఎకరాల్లో 110 ఎకరాలకు భూసేకరణ చేయడం జరిగిందని, అందులో 55 ఎకరాలకు అన్ని క్లియరెన్స్ చేసి రైతులకు సంపూర్ణంగా సుమారు 13 కోట్ల రూపాయల నష్ట పరిహారం చెక్కులను అందించి పార్క్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉపాధి అవకాశాలు పెంచేందుకు, ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందాలనే ముఖ్య ధ్యేయంతో ముఖ్యమంత్రి సంకల్పంతో ముందుకు వెళ్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో పరిశ్రమలు ఏర్పాటు చేయలేదన్నారు. రాష్ట్రంలో 20 లక్షల మంది యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలు భాగంగా ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుందని, ఈ ప్రాంతంలో ఉన్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉంటుందన్నారు. ఈ ఎంఎస్ఎమ్ఈ పార్క్ ద్వారా కనుంపల్లి మరియు గార్లదిన్నె మండలానికి చాలా ఉపయోగకరంగా పరిశ్రమలకు స్థాపించుటకు ఎంతో అనువుగా ఉంటుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవ నాయుడు, జిఎండిఐసి శ్రీనివాస్ యాదవ్, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ దేవకాంతమ్మ, గార్లదిన్నె తహసీల్దార్ మల్లికార్జున, ఏపీఐఐసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### హత్యా రాజకీయాల గురుంచి

# టీడీపీ మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లిచ్చినట్లుంది


## - ఆర్థికమంత్రి పై ఘాటు వ్యాఖ్యలు చేసిన ఉరవకొండ వైస్సార్సీపీ ఇంచార్జ్ వై. విశ్వేశ్వర్ రెడ్డి




**ఉరవకొండ – సూర్య వాస్తవం :** తెలుగుదేశం పార్టీకి విలువలు, విశ్వసనీయత గురించి మాట్లాడే నైతిక అర్హత లేదు. కూటమి ప్రభుత్వానికి గానీ,చంద్రబాబుకు గానీ వైఎస్సార్ కుటుంబాన్ని విమర్శించే స్థాయి లేదు అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వర్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. జిల్లా కేంద్రంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...చంద్రబాబు కుటుంబ రాజకీయాలపై విమర్శలు చేశారు. సొంత కుటుంబానికే న్యాయం చేయలేదు. చంద్రబాబు తన సోదరులకు ఏమాత్రం న్యాయం చేశారో, తల్లిదండ్రులకు ఎంత గౌరవం ఇచ్చారో అందరికీ తెలుసు. సొంత బావమరిది హరికృష్ణకు, ఆయన కొడుకు జూనియర్ ఎన్టీఆర్‌కు టిడిపిలో జరిగిన అవమానాలు ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం గమనిస్తూనే ఉంది. అలాంటి వారు వైఎస్ జగన్ కుటుంబం గురించి మాట్లాడటం సిగ్గుచేటు, ఆ నైతిక హక్కు మీకు ఉందా అని ప్రశ్నించాడు.ఆర్థిక మంత్రి పద్ధతి మార్చుకోవాలి: ఉరవకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రస్తుత ఆర్థిక మంత్రి కమిషన్లకు కక్కుర్తి పడి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజారుస్తున్నారు. హత్యా రాజకీయాలపై ఘాటు వ్యాఖ్యలు మానాన్న, మాసోదరుల హత్యకు ప్రధాన సూత్రధారులు మీ కుటుంబం కాదా రాజకీయంగా గ్రామాలలో ఎవరు అడ్డొచ్చినా వారిని హతమార్చే నైజం మీది. మీ బ్రదర్స్ దొంగసారా, కల్తీ మద్యం, పేకాట స్థావరాలకు కేరాఫ్ అడ్రస్.సైకిల్ గుర్తు తీసి గద్ద గుర్తు పెట్టుకోండి.రాష్ట్రాన్ని గద్దల్లా పీక్కుతింటున్న ఈ పార్టీని బందిపోటు పార్టీ అనాలా లేక ఏమని సంబోధించాలో వారే చెప్పాలి. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు, దోపిడీలకు రాబోయే రోజుల్లో రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షేమాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో పాల్గొన్న ముఖ్య నాయకులు ఈ విలేకరుల సమావేశంలో వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి సి పి వీరన్న, మీడియా కోఆర్డినేటర్ కె.వి. రమణ, కూడేరు మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, కూడేరు ఎంపీపీ నారాయణరెడ్డి, నరేష్, మరియు స్టూడెంట్ వింగ్ జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సమస్యలపై జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం

## - వినతిపత్రం అందించిన బీసీవై పార్టీ విద్యార్థి విభాగం



**ఉరవకొండ – సూర్య వాస్తవం :** భారత చైతన్య యువజన పార్టీ (బీసీవై పార్టీ) విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్‌కి పలు విద్యార్థి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. జిల్లాలో ఉన్నటువంటి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల వసూళ్లు, విద్యార్థుల హక్కుల పరిరక్షణ, ఆర్ టి ఇ చట్టం అమలు, ఉపాధ్యాయుల సమస్యలు మరియు విద్యా నాణ్యత అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బీసీవై పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ బీసీ సురేష్ యాదవ్ మాట్లాడుతూ.... అనంతపురం జిల్లాలో ఉన్నటు వంటి శ్రీ చైతన్య నారాయణ భాష్యం ట్రెల్లిస్ ఎడిఫై, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, గ్లోబల్, ఇన్ఫినిటీ, మరియు ఇతర విద్యాసంస్థల్లో విపరీతమైన ఫీజుల దోపిడీని అరికట్టాలి. అదేవిధంగా ఒక సెక్షన్ కు పర్మిషన్ తీసుకొని మూడు నాలుగు సెక్షన్లు నడుపుతున్నారు. ఏవైనా ప్రమాదాలు జరిగితే బయటకు రావడానికి సరైన దారులు గాని ఉండవు. పిల్లలకు ప్లే గ్రౌండ్ గాని , లేకుండా జిల్లా జైలు మాదిరిగా మారి నాయి తక్షణమే జిల్లాలో ఉన్నటువంటి విద్యాశాఖ అధికారి ఒక ప్రత్యేక కమిటీ వేసి ఏవైతే పర్మిషన్ లేకుండా నడుపుతున్నారు వాటి పైన చర్యలు తీసుకొని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ అమలు చేయని స్కూలు పైన చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ తెలియజేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ జిట్టా రామ్మోహన యాదవ్, బెస్త పవన్ కుమార్ మహిళా కన్వీనర్ లక్ష్మి, విద్యార్థి నాయకులు రాము నాయక్ రామంజి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్‌గా చెందేటి సుజాత



**నాయుడుపేట– సూర్య వాస్తవం :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా చెందేటి సుజాత నియమితులయ్యారు.సోమవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి . షణ్ముగం ఆధ్వర్యంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య హైదరాబాద్ లోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా చెందేటి సుజాత కు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా చెందేటి సుజాత మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా నియమించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పి.షణ్ముఖం లకు కృతజ్ఞతలు తెలియజేశారు.బీసీ సంక్షేమం కోసం,వారి హక్కులు కోసం పోరాటం చేస్తూ బీసీల అభ్యుదయానికి నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బడికాల శ్రీనివాసులు,జంబూగోళం రేవతి, కె.సుజాత,ప్రమీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మహానాడును హిందూపూర్ క్లస్టర్ లెవెల్‌లో జయప్రదం చేద్దాం

## - వై నాగేశ్వరరావు యాదవ్, స్టేట్ టీడీపీ అబ్జర్వర్ డిసిఎంఎస్ చైర్మన్



**హిందూపురం –సూర్య వాస్తవం :** హిందూపూర్ నియోజకవర్గంలో గౌరవనీయులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గౌరవనీయులు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలోలి పెద్ద ఎత్తున 11 క్లస్టర్లలో వర్చువల్ పద్ధతిలో మహానాడు కార్యక్రమం నిర్వహించుటకు ఎల్ఈడి స్క్రీన్ లను సమాకూర్చి, సమావేశ స్థలాలను ఎంపిక చేయడం జరిగింది. ప్రతి క్లస్టర్ నుండి 500 మంది తగ్గకుండా డిజిటల్ మహానాడుని వీక్షిస్తూ తెలుగుదేశం పార్టీ స్థాపకులు నటసార్వభౌమ నందమూరి రామారావు పేద బడుగు, బలహీన వర్గాల ప్రజలకు చేసిన సేవలు మరియు సంక్షేమ పథకాలు విజయాల గురించి అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సూపర్ సిక్స్ పథకాలు గురించి ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపూర్ నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాలు పార్టీ పటిష్టత గురించి మహానాడు కార్యక్రమంలో చర్చించుకొని ఆ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తీసుకొని వెళ్లి రాబోవు రోజులలో చేయు అభివృద్ధి కార్యక్రమాలను తీర్మానం చేసుకొని రాష్ట్ర మహానాడు కమిటీకి పంపించి జయప్రదం చేసుకోవడానికి క్లస్టర్స్, మండల కన్వీనర్స్ రాష్ట్రస్థాయి నాయకులు జిల్లా స్థాయి నాయకులు నియోజకవర్గం ముఖ్య నాయకులతో పెద్దలు గౌరవనీయులు పి.ఎస్ శ్రీనివాస్ మరియు బాలాజీ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం మరియు చేపట్టుబోవు కార్యక్రమాలు చర్చించుకోవడం జరిగింది.

# ప్రభుత్వ బడుల ప్రతిష్టను పెంచిన మంత్రి లోకేష్ సంస్కరణలు

## - టిడిపి జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి

**కడప –సూర్య వాస్తవం:** "విద్యార్థులను ప్రభుత్వ బడిలో చేర్పించండి -- బంగారు భవిష్యత్తును అందించండి" అనే నినాదంతో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ ముద్రించిన పోస్టర్లను సోమవారం టిడిపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ, మంత్రి లోకేష్ చేపట్టిన విద్యా సంస్కరణలతో ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ట గణనీయంగా పెరిగిందన్నారు. విద్యార్థి మిత్ర కిట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, డిజిటల్ క్లాస్‌రూమ్స్, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, షూస్ వంటి సౌకర్యాలతో ప్రభుత్వ బడులు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మారాయని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరుస్తూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందుతున్నారని, ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేతన్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సిద్ధార్థ రాయల్, అధికార ప్రతినిధి సాదిక్, కార్యదర్శులు వల్లెపు తేజ, సుమన్, జాఫర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.




PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad )